Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699



అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 244 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 8 - 5 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015


# భారత అజేయ స్ఫూర్తి... సోమనాథ్



సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగి వెయ్యేళ్లు పూర్తయిన నేపథ్యంలో, 'సోమనాథ్ స్వాభిమాన పర్వ్'ను పురస్కరించుకుని 2026 ప్రారంభంలో నేనక్కడికి వెళ్లాను. ఇప్పుడు మరోసారి సోమనాథ్‌ను దర్శించుకోబోతున్నాను. పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయాన్ని అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించి 75 వసంతాలు నిండిన సందర్భంగా నేడు మే 11న ఆ పావన క్షేత్రానికి వెళ్తున్నాను. ఆరు నెలలలోపే సోమనాథ క్షేత్రానికి సంబంధించి రెండు మహత్తర ఘట్టాల్లో పాల్గొనడం, విధ్వంసం నుంచి సృజన దిశగా సోమనాథ్ మహోజ్వల ప్రస్థానంలో భాగస్వామినవడం నిజంగా నా అదృష్టం. నాగరికతకు సంబంధించి సోమనాథ్ మనకు ఒక సందేశాన్ని అందిస్తోంది. ఆలయం ముందున్న విశాల సముద్రం అమరత్వాన్ని ఆవిష్కరిస్తోంది. తుఫానులెంత భీకరంగా ఉన్నా, అలలు కల్లోలం చేసినా.. ఆత్మగౌరవంతో, శక్తితో పునరుత్తేజాన్ని పొందగలమని సముద్రుని అలలు మనకు చెబుతున్నాయి. ప్రజా చేతనను ఎంతో కాలం అణచి పెట్టలేమని ప్రతి తరానికీ ఈ సాగరం చెబుతున్నట్లుగా అలలు తిరిగి తీరాన్ని చేరుతున్నాయి. మన ప్రాచీన గ్రంథాలిలా చెబుతున్నాయి – 'ప్రభాసం చ పరిక్రమ్య పృథివీక్రమసంభవమ్'. అంటే దివ్యమైన ప్రభాస క్షేత్రం (సోమనాథ్)లో ఒకసారి ప్రదక్షిణ చేస్తే, ఈ భూమండలం చుట్టూ ఒకసారి ప్రదక్షిణ చేసినట్టే! ప్రార్థనల కోసం ఇక్కడికొచ్చే భక్తులు.. శాశ్వతమై, దేదీప్యమై వెలుగొందుతున్న ఈ అద్భుతమైన నాగరికతా ప్రవాహాన్ని అనుభవంలోకి తెచ్చుకుంటారు. ఎన్నో రాజ్యాలు వచ్చాయి... అంతరించిపోయాయి. కాలం మారింది. విజయాలు, వినాశనాల మధ్య నుంచి చరిత్ర సాగిపోయింది. అయినా సోమనాథ్ మన చేతనలో అచంచలంగా నిలిచే ఉంది. నిరంకుశత్వాన్ని ఎదిరించి దృఢంగా నిలిచిన మహనీయులనెందరినో స్మరించుకోవాల్సిన తరుణమిది. లకులిస, సోమశర్మ ఈ ప్రభాస క్షేత్రాన్ని గొప్ప తాత్విక కేంద్రంగా నిలిపారు. వల్లభి చక్రవర్తి మహారాజ నాలుగో ధారసేనుడు శతాబ్దాల కిందటే ఇక్కడ రెండో ఆలయాన్ని నిర్మించాడు. దండయాత్రలకు ఎదురొడ్డి మన నాగరికతా గౌరవాన్ని నిలబెట్టిన భీమదేవుడు, జయపాలుడు, ఆనందపాలుడు సదా స్మరణీయులు. భోజరాజు కూడా పునర్నిర్మాణానికి సాయం చేశాడని చెబుతారు. గుజరాత్ రాజకీయ, సాంస్కృతిక శక్తిని పునరుద్ధరించడంలో కర్ణదేవుడు, సిద్ధరాజ జయసింహుడు కీలక పాత్ర పోషించారు. భావ బృహస్పతి, కుమారపాల సోలంకి, పాశుపతాచార్యులు ఈ మందిరాన్ని పునర్నిర్మించి.. ఒక గొప్ప ఆరాధన, విద్యాకేంద్రంగా నిలిపారు. విశాలదేవ వాఘేలా, త్రిపురాంతకుడు ఇక్కడి ఆధ్యాత్మిక, మేధో పరంపరను రక్షించారు. ఆలయ విధ్వంసం తర్వాత తిరిగి పూజలు మొదలుపెట్టి మహీపాలదేవుడు, రా ఖంగార్ కీలకంగా నిలిచారు. ప్రస్తుతం 300వ జయంత్యుత్సవాలు జరుగుతున్న పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ అత్యంత క్లిష్ట సమయాల్లోనూ నిరంతరం ఆరాధన కొనసాగేలా చూసి, సోమనాథుని పట్ల భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. యాత్రికుల హక్కులను కాపాడడంలో బరోడా గైక్వాడ్‌లు విశేష కృషి చేశారు. ఎంతో మంది వీరులను కన్న ఈ పుణ్యభూమిలో వీర హమీర్జీ గోహిల్, వీర వేగ్దాజీ భిల్ వంటి సాహసమూర్తుల త్యాగం, ధైర్యసాహసాలు.. సోమనాథుడికి సంబంధించి చెరగని జ్ఞాపకాలు. దేశమంతటా స్వాతంత్ర్య కాంక్ష వెల్లువెత్తుతున్న 1940వ దశకంలో, సర్దార్ పటేల్ వంటి మహోన్నత నాయకుల సారథ్యంలో నవభారత గణతంత్రానికి పునాదులు పడుతున్న వేళ.. ఒక విషయం ఆయనను నిరంతరం కలచివేసింది. అదే సోమనాథ్ ఆలయ స్థితి. అది 1947 నవంబర్ 13. ఆ రోజు దీపావళి. శిథిలావస్థలో ఉన్న ఆ ఆలయ ప్రాంగణంలో నిలబడి, సముద్ర జలాలను చేతిలో తీసుకుని ఆయన ఇలా ప్రకటించారు – "సోమనాథ్ ఆలయాన్ని పునర్నిర్మించాలని ఈ (గుజరాతీ) నూతన సంవత్సర శుభవేళ మేం సంకల్పించాం. సౌరాష్ట్ర వాసులారా.. ఇందుకోసం మీరు శక్తివంచన లేకుండా కృషిచేయాలి. అందరూ భాగస్వాములు కావాల్సిన పవిత్ర యజ్ఞమిది." సర్దార్ పటేల్ పిలుపుతో గుజరాత్ ప్రజలే కాదు, యావద్భారతమూ ఎంతో ఉత్సాహంగా స్పందించింది. కానీ విధివశాత్తూ తానెంతగానో తపించిన ఆ కల సాకారమవడాన్ని సర్దార్ పటేల్ వీక్షించలేకపోయారు. పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయ ద్వారాలు ఇంకా భక్తుల కోసం తెరుచుకోక ముందే ఆయన ఈ లోకాన్ని వీడారు. అయినప్పటికీ, ఆ ప్రభాస పట్టణ పవిత్ర తీరంలో ఆయన స్ఫూర్తి సజీవంగా నిలిచే ఉంది. ఆయన ఆశయాన్ని శ్రీ కె.ఎం. మున్షీ ముందుకు తీసుకెళ్లగా.. నవానగర్ జామ్‌సాహెబ్ ఆయనకు వెన్నుదన్నుగా నిలిచారు. 1951లో ఆలయ నిర్మాణం పూర్తయ్యాక ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను ఆహ్వానించాలని నిర్ణయించారు. నాటి ప్రధానమంత్రి పండిత్ నెహ్రూ ఎంత వ్యతిరేకించినా, వాటన్నింటినీ అధిగమించి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ వేడుకకు విచ్చేయడంతో ఆ ఘట్టం మరింత ప్రత్యేకంగా, చరిత్రాత్మకంగా నిలిచింది. ముఖ్యమంత్రిగా నేను బాధ్యతలు స్వీకరించిన 2001 అక్టోబర్ నెల నాకు గుర్తొస్తోంది. సోమనాథ్ ఆలయం తలుపులు తెరుచుకొని 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం గుజరాత్ ప్రభుత్వానికి వచ్చింది. అదే రోజు అంటే, 2001 అక్టోబర్ 31 సర్దార్ పటేల్125వ జయంత్యుత్సవాలను నిర్వహించడం యాదృచ్ఛికం. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి, హోం మంత్రి ఎల్‌కే అద్వానీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తిరుగులేని విశ్వాసం, ప్రేమతో కూడిన దేనినైనా నాశనం చేయలేమని సోమనాథ్ ఆలయం ప్రపంచానికి చాటిచెబుతోందని 1951 మే 11న చేసిన ప్రసంగంలో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ప్రజల హృదయాల్లో ఈ దేవాలయం చిరస్థాయిగా నిలిచిపోతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఆలయ పునరుద్ధరణతో సర్దార్ పటేల్ కల నెరవేరిందనీ, అయితే ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి ప్రజల జీవితాల్లో సంక్షేమాన్ని పునరుద్ధరించడం అత్యంత ముఖ్యమైనదనీ ఆయన చెప్పారు. ఇవన్నీ ఆయన అందించిన ముఖ్యమైన, స్ఫూర్తిదాయకమైన సందేశాలు. దశాబ్ద కాలానికి పైగా మేం నడుస్తున్న మార్గమిదే. 'వికాస్ భీ, విరాసత్ భీ' అనే సూత్రం నుంచి స్ఫూర్తి పొంది సోమనాథ్ నుంచి కాశీ వరకు, కామాఖ్య నుంచి కేదార్‌నాథ్ వరకు, అయోధ్య నుంచి ఉజ్జయిని వరకు, త్రయంబకేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు మన ఆధ్యాత్మిక కేంద్రాల సంప్రదాయ స్వరూపాన్ని కాపాడుతూనే.. అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దే అవకాశం మా బృందానికి లభించడం అదృష్టంగా భావిస్తున్నాను. వీటితో పాటుగా రవాణా సౌకర్యాలను కూడా మెరుగుపరచడం వల్ల మరింత మంది వీటిని దర్శించుకుంటారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. జీవనోపాధికి భరోసాను అందిస్తుంది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. సోమనాథ్‌ను రక్షించడానికి తమ ప్రాణాలను అర్పించిన వారి పోరాటాలను, త్యాగాలను ఎన్నటికీ మరచిపోకూడదు. అలాగే, ఈ ఆలయాన్ని అనేకమార్లు పునర్నిర్మించిన వారిని సైతం స్మరించుకోవాలి. దీని వైభవాన్ని పునరుద్ధరించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అనేక మంది తోడ్పాటు అందించారు. వారు భారతదేశంలోని ప్రతి భాగాన్ని పవిత్రమైనదిగా, భౌగోళిక హద్దులకు అతీతంగా వారంతా ఏకత్వ భావనతో ఉన్నారు. విభజనలతో నిండిన ఈ ప్రపంచంలో మునుపెన్నడూ లేని విధంగా ఐక్యతా స్ఫూర్తి అవసరం ఏర్పడింది. ప్రతి భారతీయుని మదిలో ఐక్యతాభావం, ఉమ్మడి నాగరికతా చైతన్యం ఉండడం వల్లనే సోమనాథ్ విజయ గర్వంతో నిలిచింది. దీనిని గౌరవిస్తూ... వెయ్యేళ్ల అసాధారణ ధైర్యాన్ని స్మరించుకుంటూ.. రాబోయే వెయ్యి రోజుల పాటు సోమనాథ్‌లో ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఈ పూజలకు సైతం అనేక మంది విరాళాలివ్వడం ఆనందాన్నిస్తోంది. ఈ ప్రత్యేక సందర్భంలో సోమనాథ్ ఆలయాన్ని సందర్శించాల్సిందిగా నా తోటి భారతీయులను కోరుతున్నాను. సోమనాథ్ తీరంలో నిలబడినప్పుడు, ఆ ప్రాచీనతను మీలో నింపుకుంటారు. మీరు భక్తి పారవశ్యంలో మునిగిపోవడమే కాదు... చెదిరిపోవడానికి అంగీకరించని, అఖండ నాగరికత మీ కళ్ల ముందు సాక్షాత్కరిస్తుంది. అజేయమైన భారతదేశపు స్ఫూర్తి తొణికిసలాడుతుంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా మన సంస్కృతికి ఎలా అజేయంగా నిలిచిందో తెలుసుకుంటారు. శాశ్వతమైన విజయాన్ని చూసే అవకాశం మీకు లభిస్తుంది. అదొక చిరస్మరణీయ అనుభవంగా మీ మదిలో మిగిలిపోతుంది. జై సోమనాథ్.

**(నరేంద్ర మోదీ, భారత ప్రధానమంత్రి, శ్రీ సోమనాథ్ ట్రస్ట్ చైర్మన్)**

# తమిళనాడులో అద్భుతం జరగబోతోంది.. ఏఐఏడీఎంకె సీనియర్ నేత అన్బళగన్ కీలక వ్యాఖ్యలు




**చెన్నై:** తమిళనాడు రాజకీయ వేదికపై మళ్ళీ 'రిసార్టు రాజకీయాలు' వేడెక్కాయి. గత కొద్దిరోజులుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, ఏఐఏడీఎంకె త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు అన్బళగన్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా ఒక 'అద్భుతం' జరగబోతోందని ఆయన వ్యాఖ్యానించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

**118 మంది ఎమ్మెల్యేల మద్దతు మాకే!**

అన్బళగన్ మీడియాతో మాట్లాడుతూ, తమ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉందని నొక్కి చెప్పారు. 'మాకు ప్రస్తుతం 118 మంది ఎమ్మెల్యేల మద్దతు లభిస్తోంది. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా ఇతర పక్షాల మద్దతు కూడా మాకు లభించబోతోంది అని ఆయన పేర్కొన్నారు.

**మళ్ళీ తెరపైకి రిసార్టు రాజకీయాలు**

ప్రభుత్వ ఏర్పాటు దిశగా పావులు కదుపుతున్న [illegible], తమ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే రాష్ట్రంలో క్యాంప్ రాజకీయాలు మొదలయ్యాయి. సీనియర్ నేతల పర్యవేక్షణలో సుమారు 27 మంది ఎమ్మెల్యేలు పుదుచ్చేరిలోని ఒక ప్రైవేట్ రిసార్టుకు చేరుకున్నారు. సీవీ షణ్ముగం నేతృత్వంలో మిగతా ఎమ్మెల్యేలను మరొక రహస్య ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. తమ ఎమ్మెల్యేలపై ఒత్తిడి రాకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**గవర్నర్ నిర్ణయంపైనే అందరి కళ్లు**

మరోవైపు, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖులు ఇప్పటికే రాష్ట్రంలోని పరిస్థితులపై స్పందిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన వారికి అవకాశం ఇవ్వాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. ఈ ఉత్కంఠభరిత పోరులో గవర్నర్ ఎవరిని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానిస్తారు? అన్బళగన్ చెప్పిన ఆ 'అద్భుతం' ఏ రూపంలో ఉండబోతోంది? అనేది హాట్ టాపిక్‌గా ఉంది.











# నాడు బుల్లెట్ ఎక్కా - నేడు రాష్ట్రానికి బుల్లెట్ తెచ్చా : కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు




# బాల్యం కేంద్రాలలో చిన్నారుల ఉచిత విద్యకు అడ్మిషన్లు ప్రారంభం

**- తల్లిదండ్రులు 3 నుంచి 5 సంవత్సారాల వయస్సు గల తమ చిన్నారులను బాల్యం విద్యా కేంద్రాల్లో చేర్పించండి - బాల్యం విద్యా కేంద్రాల్లో అడ్మిషన్ల నమోదు శాతం పెంచుతూ సృజనాత్మకమైన విద్యాబోధన బాల్యం అధ్యాపకులు అందించాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖ నగరంలో గల బాల్యం విద్యా కేంద్రాలలో చిన్నారుల ఉచిత విద్యకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, 03 నుంచి 05 సంవత్సారాల వయస్సు గల విదార్థినీ విద్యార్థులను బాల్యం విద్యా కేంద్రాల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవగాహన పరిచి అడ్మిషన్ల నమోదు సంఖ్య పెంచేలా కృషి చేయాలని,విద్యా కేంద్రాల్లో బాల్యం విద్యార్థినీ విద్యార్థులను ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేసేలా వినూత్నమైన పద్ధతిలో సృజనాత్మకత కలిగేలా బాల్యం అధ్యాపకులు విద్యా బోధన చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బాల్యం విద్యా కేంద్రాల ప్రాజెక్ట్ అధికారికి, అధ్యాపకులకు ఆదేశించారు.

బుధవారం జీవీఎంసీ కమీషనర్ కార్యా లయంలో జరిగిన 2026-2027 విద్యా సంవత్సరంనకు గానూ బాల్యం విద్యా కేంద్రాల్లో 03 నుంచి 05 సంవత్సారాల వయసు గల విదార్థిని విద్యార్థుల ఉచిత విద్యకు అడ్మిషన్లను ప్రారంభానికి సర్వే నిర్వహించేందుకుగాను పూర్తి సమాచారంతో కూడిన అవగాహన పరమైన "కరపత్రం", "సోషల్ మీడియా పోస్టర్" లను కమిషనర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో అంగన్వాడి కేంద్రాలు లేని ప్రాంతాలలో దారిద్య రేఖకు దిగువన ఉన్న కుటుంభాలలో నివసిస్తున్న 03 నుంచి 05 సంవత్సారాల వయస్సు గల విదార్థిని విద్యార్థులకు విలువ లతో కూడిన నాణ్యమయిన ఉచిత పూర్వ ప్రాథమిక విద్య అందిం చేందుకు గాను ఈ సర్వే చేపట్టడం జరుగుతుందని, ప్రైవేటు కాన్వెంట్‌లలో ఫీజులు చెల్లించలేని తల్లి తండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు. 2026--2027 విద్యా సంవత్సరంనకు గాను బాల్యం విద్యా కేంద్రాలలో నమోదుశాతం పెరిగే విధంగా ఈ వేసవి సెలవులలో తగు ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. అంతేగాక బాల్యం విద్యా కేంద్రాలలో ఉన్నతమయిన పూర్వ ప్రాథమిక విద్య అందిస్తూ తద్వారా ప్రభుత్వ పాఠశాలలో మొదటి తరగతి యందు నమోదు శాతం పెరగాలని ఆదేశించారు. తక్కువ ఖర్చుతో విధ్యార్థులకు ఉత్తమమయిన, ఆకర్షితమైన పూర్వ ప్రాథమిక విద్యను అందిచే విధంగా బాల్యం విద్యా కేంద్రాలు యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా తల్లి తండ్రుల అందరికి తెలియజేయాలన్నారు. 3 నుంచి 5 సంవత్సరాల విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్య పై సృజనాత్మకత పెరిగే విధముగా విద్యా బోదన చేపట్టాలని బాల్యం అధ్యాపకులకు తెలియపరుస్తూ, బాల్యం విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించేలా తగు చర్యలు చేపట్టాలని బాల్యం ప్రాజెక్ట్ అధికారి హెచ్.శంకర్రావుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమీషనర్ ఎస్.ఎస్, వర్మ, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఆవుపాటి మోహన్ కుమార్, బాల్యం విద్యా కేంద్రాలలో పనిచేసే బాల్యం అధ్యాపకులు, బాల్యం సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు హాండ్స్ ఆన్ బోధన చేయాలి

**- హాండ్స్ ఆన్ ఆక్టివిటీని విద్యాబోధన సామర్థ్యం పెంచుకోవాలి**

**- విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్**






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సైన్స్ ఉపాధ్యాయులు హాండ్స్ ఆన్ ప్రాక్టీకల్స్ నిర్వహించడం ద్వారా భోధనను మెరుగు పరచుకోవాలి అని విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ కోరారు. అక్కయ్యపాలెంలో ఒక ప్రైవేటు హెటల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయులు (ఆంధ్రప్రదేశ్ బయాలాజికల్ టీచర్స్ ఫోరం) బోధనా సామర్థ్యం పెంపొందించే కార్యశాల లో ఆయన మాట్లాడారు. అలాగే కృత్రిమ మేధ (ఏఐ)తో విద్యా బోధన సామర్థ్యం పెంచుకోవాలని సూచించారు. అంతేకాక ఉపాధ్యాయులు అనుభవాత్మక బోధనా పద్ధతి అవలంభించడం అవసరం అన్నారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జోగా చంద్రశేఖర్ 6వ మరియు 7వ తరగతులకు సంబంధించిన నూతన పాఠ్య పుస్తకాల విషయంలో తమ అనుభవం ఆధారంగా తయారు చేయాలి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బయాలాజికల్ టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నీలకంఠ మారుతున్న 6,7,8 తరగతులలో ఉన్న సైన్స్ భావనలను ప్రయోగ పూర్వకంగా ఎలా చెప్పాలో ఇక్కడ ప్రాక్టికల్‌గా నేర్పుతున్నాం అన్నారు. ఫోరమ్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఉపాధ్యాయుల వృత్తి అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, ప్రాక్టికల్స్ ద్వారా, సాంకేతికత ద్వారా బోధన మరింత ప్రభావవంతంగా మారుతుందని అన్నారు. ప్రధానంగా రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో బోధనా సామగ్రి తయారీ, పాఠ్య ప్రణాళికలు, ప్రజెంటేషన్లు, పోస్టర్లు, విద్యా వీడియోల తయారీ, మూల్యాంకన సౌలభ్యం, తక్కువ సమయంలో ఎలా పిల్లలకు ఎలా అర్థం అయ్యేలాగా చెప్పడానికి వ్యూహాలు, నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థులకు అనుకూల బోధన పద్ధతులు గురించిన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఉమ, అకాడమిక్ కన్వీనర్ జాకీర్ అహ్మద్, విశాఖ జిల్లా అధ్యక్షులు ఎం.వి.విశ్వేశ్వరరావు, సురేంద్ర, వేణు గోపాల్ రావు, ఆర్పీ డేవిడ్, సజీవ రాజు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు అందరూ పెద్ద వాల్తేరులో ఉన్న బయోలాజికల్ పార్క్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న ఔషధ మొక్కలు గురించి డాల్ఫిన్ నేచర్ కన్సర్వేషన్ సొసైటీ వ్యవస్థాపకులు రామమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు మంగతాయారు వివరించారు.

అలాగే గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్య దర్శి జెవి రత్నం పర్యావరణ కాలమానిని ఆధారంగా చేసుకుని పర్యావరణ దినోత్సవాలు నిర్వహించాలని కోరారు. అందరికీ కారణానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నడకుదురులో స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు



**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్ కరప మండలం నడకుదురులో నిర్వహించిన స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి అన్నమణి, డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్ల పక్కన పేరుకు పోయిన చెత్తను వర్గీకరించడం, వ్యర్థాల పోగులను తొలగించడం, వాటిని సంపద సృష్టి కేంద్రాలకు, కేటాయించిన ప్రదేశాలకు తరలించే పనులను అధికారులు సమీక్షించారు. అదేవిధంగా గ్రామంలో చేపడుతున్న శుభ్రత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, పాఠశాలలు, వీధులు, ప్రజా ప్రదేశాల్లో నిర్వహిస్తున్న పరిశుభ్రత పనులపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యర్థాలను వేర్వేరు విధాలుగా వర్గీకరించి సరైన ప్రదేశాలకు తరలించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల రక్షణకు సహకరించండి

**- డీజీపీకి వయోవృద్ధుల సమాఖ్య వినతి**



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** వర్తమాన కాల పరిస్థితుల్లో వయోవృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో నివసిస్తున్న వయోవృద్ధుల రక్షణకు పటిష్ఠ వ్యూహాన్ని అమలు చేయాలని కోరుతూ డీజీపీ సీవీ ఆనంద్‌కు తెలంగాణ వయోవృద్ధుల సంఘాల సమాఖ్య విజ్ఞప్తి చేసింది. తల్లిదండ్రులు, వయోవృద్ధుల భరణం, సంక్షేమ చట్టంలోని సెక్షన్ 21 ప్రకారం వీరు సవాళ్లను ఎదుర్కొంటున్నపుడు వారి ప్రాణాలను, ఆస్తులను కాపాడటం చట్టపరమైన బాధ్యతగా ఉందని, దీన్ని అమలు చేయాలంటే సమగ్ర ప్రణాళిక అవసరమని సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. ఈ చట్టం ప్రకారం పోలీసులు తమ ప్రాంతంలోని వయోవృద్ధుల రిజిస్టర్ నిర్వహించాలని, వారి ఇళ్లను తరచూ సందర్శిస్తుండాలని, వారి ప్రాణాలు, ఆస్తుల రక్షణకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించేలా తగు ఆదేశాలు జారీ చేయాలని సమాఖ్య ప్రతినిధులు డీజీపీని కోరారు. తెలంగాణ వయోవృద్ధుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు లక్ష్మయ్య, సుభాకర్ రావు, జ్ఞానేశ్వర్, కృష్ణప్రసాద్ తదితరులు డీజీపీని కలిసిన ప్రతినిధి బృందంలో ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన వల్లూరి దుర్గాప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** క్రీడా స్ఫూర్తితో, స్నేహభావంతో, పోరాట ప్రతిమతో క్రీడల్లో పాల్గొని క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, తదితరులు పిలుపునిచ్చారు. సామర్లకోట జూనియర్ కళాశాల మైదానంలో వల్లూరి దుర్గాప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు సరోజ వాసు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమార స్వామి, కంటే జగదీష్ మోహన్, పిట్టా జానకి రామా రావు, ముత్యం రాజబాబు, హైదరాబాద్ కి చెందిన కుందన సాయి టెక్నాలజీస్ సీఈఓ స్వర్ణ పూరి మహేష్ హాజరయ్యారు. ముందుగా దుర్గాప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అధితులు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్య సంరక్షణకు ఎంత గానో ఉపయోగపడతాయని, క్రీడలు ద్వారా అనేక మంది ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. ప్రతీ ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ టోర్నమెంట్‌లో పాల్గొనాలన్నారు. రానున్న రోజుల్లో సామర్లకోటలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేస్తామని సరోజ వాసు పేర్కొన్నారు. ఆర్గనైజర్ మాస్ రాజా, సాపిరెడ్డి హేమంత్‌లు మాట్లాడుతూ తమ చిన్నతనం నుండి మా స్నేహితుడు వల్లూరి దుర్గాప్రసాద్ కలిసి పలు క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనడం జరిగిందని, దుర్గాప్రసాద్ అకాల మృతి చెందడం బాధాకరమన్నారు.

తమ స్నేహితుడి జ్ఞాపకార్థం సామర్ల కోట లోకల్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశామని, ఈ టోర్న మెంట్‌లో పాల్గొనే టీమ్లకు ఉచిత ఎంట్రీ కల్పించడం జరిగిందని టోర్నమెంట్లో 22 టీములు పాల్గొనడం జరుగుతుంద న్నారు. టోర్నమెంట్ విజేతలకు 20 వేలు, 10 వేలు నగదు బహుమతి, షీల్డ్, ఉత్తమ బ్యాట్స్ మెన్, ఉత్తమ బౌలర్లకు నగదు బహుమతి, షీల్డ్ అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు రాజా, హేమంత్‌లో తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన నాయకులు మంచెం సాయిబాబు, క్రికెట్ కోచ్ గున్నబత్తుల దుర్గాప్రసాద్, కాళ్ల రవీంద్రబాబు, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# సమాధానం చెప్పలేకే దాడులు.. బండి సంజయ్‌పై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ..దాడులను తీవ్రంగా ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొల్పుతున్నారంటూ బండి సంజయ్‌పై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు.

**కేటీఆర్ ట్వీట్..**

'ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో మాట్లాడాం. పట్టపగలు గుండాల మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటు. సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బ తీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఆఫ్‌లైన్ ప్రక్రియలోనే బదిలీలు చేయండి

**- సర్కారును కోరిన వైద్యుల సంఘాలు**



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** వైద్య ఆరోగ్య శాఖలో బదిలీల ప్రక్రియను ఆఫ్‌లైన్ పద్ధతిలో చేపట్టాలని ఆ శాఖలోని సంఘాలు సర్కారుకు విజ్ఞప్తి చేశాయి. ఆన్‌లైన్ విధానం వల్ల వెయిటేజి, సీనియారిటీ ప్రాధాన్యం, తుది కేటాయింపుల్లో పారదర్శకత లోపిస్తుందని వైద్యుల సంఘాలు ఆరోపించాయి. తక్షణమే ఆన్‌లైన్ బదిలీ విధానంపై సమీక్ష చేయాలని సర్కారును డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వర్యంలోని వైద్యుల బృందం రాష్ట్ర వైద్య విద్య సంచాలకుడు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్, ప్రజారోగ్య సంచాలకులను వేర్వేరుగా కలిసింది. ఆన్‌లైన్ విధానంపై తమకున్న అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ఈ బృందంలో టీజీజీడీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరహరి, ఇతర సభ్యులు డాక్టర్ లాలూ ప్రసాద్, డాక్టర్ రౌఫుద్దీన్ ఉన్నారు. ఇదిలా ఉండగా ఆఫ్‌లైన్‌లో బదిలీలు చేపట్టాలని కోరడంపై వైద్యశాఖలోని ఉద్యోగులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కాగా యూనియన్ల పేరుతో ఒక్క హైదరాబాద్‌లోనే ఏకంగా 94 మంది వైద్యులు బదిలీల నుంచి తమను మినహాయించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను కోరారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సంఘాల్లో 720మంది ఆఫీసు బేరర్లు ఉన్నారని, ఇప్పుడు వారంతా సంఘాల పేర్లతో బదిలీల నుంచి మినహాయింపులు కోరితే అర్హత ఉన్న వారికి అన్యాయం జరుగుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్ పద్ధతిలోనే బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్న తమిళనాడు గవర్నర్ : టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేను ప్రజలు గెలిపిస్తూ తీర్పు ఇచ్చారని.. దానిని ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అగౌరవపరుస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న తమిళనాడు గవర్నర్.. ప్రజా తీర్పును గౌరవించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న తాజా పరిణామాలపై గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో టీ పీసీసీ చీఫ్ మాట్లాడారు. 108 స్థానాలు గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించక పోవడం దురదృష్టకరమని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేదిగా ఉందన్నారు. గవర్నర్ తీసుకుంటున్న ఈ నిర్ణయాలు.. ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయనే అనుమానం తనకు కలుగుతుందన్నారు. సింగిల్ లార్జెస్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్‌తోపాటు ఎస్ఆర్ బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా? లేక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించాలనే ఉద్దేశపూర్వకంగా ఆయన ఇలా చేస్తున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోందని టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన.. దానిని అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందంటూ బీజేపీపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా టీవీకే పార్టీకి అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. కేరళ పర్యటన పేరుతో మరింత జాప్యం చేయడం యాదృచ్ఛికం కాదు.. కుట్ర రాజకీయాల్లో భాగమే అంటూ గవర్నర్ తీరును ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ ఎండగట్టారు. విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టి చేతులతో తిరిగి రావడం చూస్తే గవర్నర్.. రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ గేట్‌కీపర్ అని స్పష్టమవుతోందని వ్యంగ్యంగా అన్నారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామమాత్రమే.. విచక్షణాధికారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం చేయడమేనని ఈ సందర్భంగా గవర్నర్ తీరును ఆయన ఎండగట్టారు. కోట్ల మంది ఓట్లు వేసి విజయ్ పార్టీని గెలిపిస్తే..వారి కలలను గవర్నర్ రాజ్‌భవన్‌లో బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ పదవి రాజ్యాంగ పదవి.. దాన్ని బీజేపీ రాజకీయ పావుగా వాడుకుంటే దేశంలో ఫెడరల్ వ్యవస్థకే ప్రమాదమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

# కాలువ కబ్జాతో నిల్వ చేరిన మురుగు నీరు

## - నెల్లూరు పట్టణంలో 44వ వార్డు ప్రజలు ఇక్కట్లు
## - నెల్లూరు నగర్ కమిషనర్‌కు వినతి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** స్వార్థప్రయోజనాలు కొరకు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆపోజిట్ ఉన్న గాయత్రి ఎంటర్ ప్రైజెస్ దుకాణదారుడు మునిసిపల్ కాలువను పబ్లిక్‌కి కనిపించకుండా కబ్జా చేసి వ్యాపారంకు చెందిన వస్తువులను పెట్టడంతో కాలువ క్లీనింగ్‌కు వీలు లేకుండా చేసారు. దీంతో మురుగు నీరు సరఫరాకు అంతరాయం కలిగింది. 44 వార్డ్‌లకు చెందిన ప్రజలు దుర్గంధంతో ఇబ్బందులు పడి కాలుష్యంకు గురి అయిన 10 ఏళ్ల నుండి అవస్థలు పడుతున్నారు. నెల్లూరు నగర కమిషనర్ చర్యలు తీసుకొని కాలువ మరమ్మతులు చేసి ప్రజలకు డ్రైనేజి సౌకర్యాలు కల్పించాలని కోరారు. నెల్లూరు రాయజీ వీధి కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా వున్నా, జై గాయత్రీ ఎంటర్ప్రైజెస్ పైన చూపబడిన ఈ బోర్డు మరియు ఆ పీపాల కింద ఒక మునిసిపల్ కాలువ వుంది. అందులో ఇప్పటికే చెత్త నిండి కాలువలో నీరు పోవటం ఆగిపోయింది. ఆ కాలువ క్లీన్ చేసి దాదాపు 10 సంవత్సరాల పై మాటే. ఇప్పుడు భారీ వర్షం వస్తే దీనివల్ల నీరు రోడ్డు పైకి వస్తుంది. షాప్ యజమాని కాలవ కనబడకుండా అతని సామాన్లు పెట్టినాడు. దీనివల్ల కొన్ని కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. 44వ వార్డు పరిధిలో గల ప్రధాన సమస్యలు దీనిపై కమీషనర్ దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

# తెలుగుదేశం మహానాడు పండగ నెల్లూరు జిల్లాకు రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది

## - రాష్ట్ర ఏపీ ఈ ఏం సి ఎల్ చైర్మెన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి







**నెల్లూరు/కోవూరు, (రాజధాని వార్తలు):** మహానాడు వేదిక నెల్లూరు జిల్లాలో కొడవలూరు మండలంలో జరుగుటకు భూమి పూజ జరగడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఏపీ ఈఎంసి ఎల్ చైర్మెన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలంలో కిసాన్ సెజ్‌లో మే 27, 28, 29 తేదీల్లో జరగనున్న మహానాడు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈరోజు భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం మహానాడును మా సొంత మండలం అయిన కొడవలూరు మండలంలో నిర్వహించడం నాకు ప్రత్యేకంగా గర్వకారణం అని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ అలాగే పార్టీ పెద్దలందరికీ తాను హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఈ మహానాడును తమ ఇంట్లో పండుగలా భావించి విజయవంతం చేయడానికి కట్టుబడి ఉన్నారు. పసుపు పండుగకు తరలివచ్చే ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తకు కుటుంబ సభ్యులందరికీ ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూసుకునే బాధ్యత నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఏర్పాట్లు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీదా రవిచంద్ర మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా కారల్ మార్క్స్ జయంతి




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రపంచ మేధావి ఏ శతబ్దపు విశిష్ట వ్యక్తిగా ఐక్యరాజ్య సమితిచే గుర్తింపు పొందిన కారల్ మార్క్స్ 208వ జయంతి కార్యక్రమం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బాలం శ్రీనివాస్ మాట్లాడుతూ పీడీత ప్రజల పోరాటాలు ద్వారా కార్మిక రాజ్య స్థాపన జరుగుతుందని కారల్ మార్క్స్ తన సిద్ధాంతం ద్వారా తెలియచేసారన్నారు. దోపిడీకి గురయ్యే వారు, దోపిడీ చేసేవారు మధ్య ఘర్షణ వర్గ పోరాటాల వలనే నూతన సమాజం ఏర్పడుతుందని సోషలిస్ట్ వ్యవస్థలో ప్రతి మనిషికి విద్య, వైద్యశ్రీ, ఉపాధి, నివాసం అందరికి ఉచితంగా అందుబాటులో ఉంటుందని, నేటికీ ప్రపంచంలో 200 కోట్ల మంది ఎర్ర జెండా నీడలో వున్నారని చెప్పారు. ఈ సందర్భంగా కారల్ మార్క్స్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, నాయకులు కే తులసి దాస్, దారభాని కృష్ణ, బాలం సత్తిబాబు, సైపురెడ్డి యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# "విశాఖ - కొల్లాం" వీక్లీ స్పెషల్ ట్రైన్ ఏర్పాటు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** విశాఖ పట్నం – కొల్లాం, కొల్లాం – విశాఖపట్నం ప్రత్యేక వీక్లీ ట్రైన్‌ను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసినట్టు సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ 18501 విశాఖ – కొల్లాం వెళ్ళే రైలు విశాఖపట్నంలో ఉదయం 8:20 నిమిషాలకు బయలుదేరి 10:28 నిమిషాలకి సామర్లకోట చేరుకుంటుందన్నారు. అలాగే 18502 కొల్లాం – విశాఖ రైలు, కొల్లాంలో సాయంత్రం 17:20 నిమిషాలకు బయలుదేరి మరోసటి రోజు రాత్రి 19:13 గంటలకు సామర్లకోట చేరుకుని విశాఖ బయలుదేరి వెళుతుందన్నారు. రైలు ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ మేనేజర్ రమేష్ తెలిపారు.

# ఏపీకి మరో దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్

## - శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్ - రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి, 3 వేల ఉద్యోగాల కల్పన



**సత్యవేడు /శ్రీసిటీ, (రాజధాని వార్తలు):** ఏపీకి అంతర్జాతీయ పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడలో బుధవారం ఉదయం అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ ఏసీ తయారీ యూనిట్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు సంస్థ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్‌తో కలిసి మంత్రి లోకేష్ క్యారియర్ ఏసీ తయారీ పరిశ్రమకు భూమిపూజ చేశారు. అనంతరం సంస్థ ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. దేశంలో క్యారియర్ సంస్థ కార్యకలాపాలు ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నాయి. హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో తయారీ యూనిట్, హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ కలిగి ఉంది. ఏసీ తయారీ రంగంలో పేరుగాంచిన క్యారియర్ గ్లోబల్ రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో అత్యాధునిక తయారీ యూనిట్‌ను స్థాపించనుంది. ఈ ప్లాంట్ హెచ్‌వీఏసీ, సంబంధిత ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే కాకుండా కార్యకలాపాల సామర్థ్యాన్ని, విస్తృతిని పెంచనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 39 ఎకరాలను ప్రజాప్రభుత్వం కేటాయించింది. ఈ కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్టైస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో–ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి ఒకరు మృతి



**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** మండలంలోని శిరసనంబెడు గ్రామ పంట పొలాల్లో పిడుగు పడి గొర్రెలు మేపుకుంటున్న శిరసానం బెడు గ్రామానికి చెందిన సిద్ధార్థన (48) అక్కడికక్కడే మృతి చెందాడు. సిద్ధార్థన బుధవారం గొర్రెలు తోలుకొని పోయి పంట పొలాలలో మేపుకుంటూ ఉండగా ఉరుములు మెరుపులతో పిడుగు పడడంతో మృతి చెందారు. మృతి చెందిన సిద్ధార్థనకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిడుగుపాటు కారణంగా మృతి చెందిన సిద్ధార్థన కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కామేష్ యాదవ్‌పై గత ప్రభుత్వంలో పెట్టిన లిక్కర్ కేసును కొట్టివేత



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కామేష్ యాదవ్‌పై గత ప్రభుత్వంలో పెట్టిన లిక్కర్ కేసును కోర్టు కొట్టి వేశారు. దీంతో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ గత వైకాపా ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకులు ఇబ్బంది పెట్టే విధంగా తమ అధినేత బొజ్జల సుధీర్ రెడ్డి నుంచి కింద స్థాయి నాయకులు వరకు పెట్టిన అక్రమ కేసులు ఒక్కొక్కటిగా కోర్టు కొట్టి వేస్తూ ఉందని, నేడు శ్రీకాళహస్తి మాజీ మండలాధ్యక్షుడు కామేష్ యాదవ్ అక్రమ కేసు అక్రమ కేసుగా భావించి కోర్టు కొట్టివేయడం జరిగిందన్నారు. ఇది తమ నిజాయితీకి నిదర్శనమని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీకి నిబద్ధతకు నిదర్శనమని, టిడిపిలో ఉండే నాయకులు కూడా అంతే నిబద్ధతతో ఉంటారని, ఇలాంటి వ్యక్తులపై అక్రమ కేసులు గత ప్రభుత్వంలో అప్పటి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పెట్టడం ఆయన అహంకారానికి నిదర్శమన్నారు. అయితే నిజానిజాలు తెలుసుకున్న కోర్టు నేడు కేసులు కొట్టి వేయడం ప్రతి ఒక్కరు కోర్టు తీర్పును ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు.

# సంపాదకీయం

## ప్రతిపక్షమా.. నిన్ను నీవు చదువుకో!

నడుస్తున్న చరిత్రలో ఎన్నికల ప్రకరణం ఒకటి ముగిసింది. భారత ప్రజాస్వామిక ప్రతిపక్షానికి ఒక పరీక్షా ఘట్టం ప్రారంభమయింది. అవును, ప్రతిపక్షం ఆత్మశోధన చేసుకోవల్సిన సమయమిది. కఠోర సత్యాలను ఎదుర్కోవల్సిన సందర్భమిది. ప్రశ్నలు, నిస్సంశయంగా కఠిన ప్రశ్నలు, మనస్తాపం కలిగించే ప్రశ్నలు వేసుకోవల్సిన అగత్యమిది. రెండు సంవత్సరాల క్రితం లోక్‌సభ ఎన్నికలలో ప్రజల తీర్పు ఆశ్చర్యకరంగా ప్రతిపక్షానికి ఒక అవకాశాన్ని సమకూర్చింది. అయితే తదాది ఆ అవకాశం అంతకంతకూ కృశించిపోతోంది. ఇప్పుడు పూర్తిగా లేకుండా పోయింది. జాతీయ ఆధిపత్యం, సంపూర్ణ అధికారం అనే తన దీర్ఘకాలిక లక్ష్యసాధనలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రముఖ మైలురాయిని దాటింది. పశ్చిమ బెంగాల్‌ను బీజేపీ చరిత్రాత్మకంగా గెలుచుకోవడం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. అది బీజేపీకి ఒక గొప్ప ముందడుగు, సందేహం లేదు. అయితే వర్తమాన భారతదేశ ఎన్నికల సమగ్రతకు (ఇంకా ఏమైనా మిగిలివుంటే) అదొక తిరుగులేని తిరోగతి కూడా. ఈ చివరి రెండు మాటలలోని నామవాచకాన్ని మనసును స్థిమితం చేసుకుని అంగీకరిద్దాం; దానికి ముందున్న విశేషణం శాశ్వత నిజం కాబోదని ఆశిద్దాం, కాకుండా ఉండేందుకు సంకల్పిద్దాం. కేరళ, తమిళనాడు ఎన్నికల ఫలితాలు ఆ కఠోర సత్యం నుంచి మన దృష్టిని మళ్లించలేవు. కేరళలో జరిగిందేమిటి? పదేళ్ల క్రితం వరకూ ప్రతి ఐదేళ్లకొకసారి ఓటర్లు ప్రత్యామ్నాయ పార్టీని ఎన్నుకుంటూ ఉండేవారు. అలా కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ లేదా సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రతి ఐదేళ్లకొకసారి ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వస్తుండేవి. ఏ ఒక్క కూటమీ వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చేది కాదు. 2021లో ఎల్‌డీఎఫ్ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చింది. 2026లో ఆ అరుదైన ఆనవాయితీకి భంగం కలిగింది. ఈసారి యూడీఎఫ్ అధికారంలోకి వచ్చింది. అంటే కేరళ రాష్ట్ర విశిష్ట రాజకీయ సంప్రదాయం - ప్రతిసారీ ప్రత్యామ్నాయ పార్టీని ఎన్నుకోవడం - పునరుద్ధరణ అయింది. ఇది శుభ పరిణామమే. ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల అసంతృప్తి ఈ ఎన్నికల తీర్పులో పూర్తిగా ప్రతిబింబించింది. తమిళనాడులో విజయ్ టీవీకే మహావిజయం ఆశ్చర్యకరం. వర్తమాన భారతదేశంలో నిజమైన అద్భుత రాజకీయ పరిణామమది. అయితే మరొక రాష్ట్రంలో సుసాధ్యం కాని సఫల నమూనా అది. డీఎంకే సర్వాధిపత్యం తమిళులకు వెగటు కలిగించింది. ప్రత్యామ్నాయానికి ఆరాటపడ్డారు. చీలికలతో కునారిల్లి, మళ్లీ సుసంఘటితమైన అన్నాడీఎంకే తాము కోరుకునే ప్రత్యామ్నాయ పాలననందించలేదని తమిళులు భావించారు. పైగా, తమిళనాడు రాజకీయ సంస్కృతికి విరుద్ధంగా వ్యవహరించే బీజేపీతో అన్నాడీఎంకే అంటకాగడాన్ని తమిళులు సుతరామూ అంగీకరించలేకపోయారు. ద్రావిడ భావజాలాన్ని గౌరవిస్తూ డీఎంకే రాజకీయ నమూనాకు భిన్నంగా ఉండే పార్టీని తమిళ ఓటర్లు కోరుకున్నారు. ఎమ్‌జీఆర్ స్ఫూర్తితో ఆయన బాటలో నడయాడుతూ ప్రజారంగంలోకి వచ్చిన తమ ఆరాధ్య నటుడు విజయ్ పార్టీకి పట్టంకట్టి తమిళ ప్రజలు కొత్త చరిత్రకు నాంది పలికారు. డీఎంకే తన 'రాజకీయ ప్రత్యర్థి' అని, బీజేపీ 'భావజాల విరోధి' అని స్పష్టం చేస్తూ తాను సదా పెరియార్, కామరాజ్, అంబేడ్కర్ ఆదర్శాల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తానని విజయ్ ప్రకటించడం తమిళ ప్రజలను బాగా ఆకట్టుకున్నది. తమిళ రాజకీయాల స్వతస్సిద్ధ సంప్రదాయాలకు సరికొత్త విశిష్ట ప్రతీకగా భాసిల్లిన విజయ్‌కు అధికారం అప్పగించేందుకు తమిళులకు అభ్యంతరం లేకపోయింది. పర్యవసానమే తమిళనాట పెనుమార్పు. అసోంలో బీజేపీకి లబ్ధి సమకూరేలా నియోజకవర్గాల సరిహద్దులను ఎన్నికల సంఘం మార్చివేసింది. ఆ నియోజకవర్గాల పునర్విభజన మత ప్రాతిపదికన జరిగిందన్నది ఒక చేదు సత్యం. భారతదేశ ఎన్నికల చరిత్రలో మున్నెన్నడూ సంభవించని పరిణామమది. ఆ కారణంగానే ఎవరూ ఓటు వేయకముందే పది సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. సరే, ముఖ్యమంత్రి హిమంతశర్మ వాగరులిలో మతవిద్వేషం కాక మరేముంటుంది? 'మియాన్' సామాజికవర్గానికి వ్యతిరేకంగా ఆయన పేలిన అవాకులు చెవాకులను ఎన్నికల సంఘమేకాదు, సర్వోన్నత న్యాయస్థానమూ మౌనంగా వింటూ ఉండిపోయింది. మరి ప్రతిపక్షం ఏమి చేసింది? ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. పాలక పక్షంపై పోరాడేందుకు రాజకీయ సంకల్పం చూపిందా? లేదు. ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వాటిపై ఆయనను నిలదీసిందా? లేదు కదా. గాయకుడు జుబిన్ గర్గ్ మరణం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక భావోద్వేగ అంశమయింది. ప్రతిపక్షం ప్రతిస్పందన ఏమిటి? సత్యశోధన చేసి ఆ గాయకుడి అభిమానులకు ఊరట కల్పించిందా? సరి సరి. పాలక పక్షాన్ని ఎదుర్కోవడంలో అసోం ప్రతిపక్షం వ్యవహరించిన వైనం ఎన్నికల్లో ఓడిపోవడం ఎలా అనే విషయానికి ఒక ప్రశస్త పాఠ్యపుస్తకం సుమా! బెంగాల్‌లో ప్రతిపక్షం అసోం విపక్షం వలే బలహీనంగా లేదు. బీజేపీకి బలమైన సవాల్ విసరలేదని మమతా బెనర్జీని ఎవరూ ఆక్షేపించలేరు. ఆమెకు ఒక స్పష్టమైన వ్యూహం ఉన్నది; దానిని పటిష్ఠంగా అమలుపరచగల సామర్థ్యమూ ఉన్నది; ఎదురులేకుండా దూసుకొస్తోన్న బీజేపీని నిలువరించగల తృణమూల్ కాంగ్రెస్ రూపేణా సంస్థాగత శక్తియుక్తులూ ఉన్నాయి. నిజమే, బెంగాల్‌లో ప్రతిపక్షాలు సమైక్యంగా లేవు. అయితే ఈ ప్రతికూల పరిస్థితి మమతకు అనుకూలతగా పరిణమించింది. వామపక్షాలు వేర్వేరుగా పోటీ చేశాయి. ఇక కాంగ్రెస్‌తో మమత పార్టీకి వాటిల్లిన నష్టం స్వల్పమైనదే. వాస్తవాలను అవును.. కఠోర వాస్తవాలను సూటిగా, నిశితంగా చూద్దాం.

# ఉపాధ్యాయులు హాండ్స్ ఆన్ బోధన చేయాలి

## - హాండ్స్ ఆన్ ఆక్టివిటీని విద్యాబోధన సామర్థ్యం పెంచుకోవాలి

## - విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సైన్స్ ఉపాధ్యాయులు హాండ్స్ ఆన్ ప్రాక్టీకల్స్ నిర్వహించడం ద్వారా భోధనను మెరుగు పరచుకోవాలి అని విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ కోరారు. అక్కయ్యపాలెంలో ఒక ప్రైవేటు హెటల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయులు (ఆంధ్రప్రదేశ్ బయాలాజికల్ టీచర్స్ ఫోరం) బోధనా సామర్థ్యం పెంపొందించే కార్యశాల లో ఆయన మాట్లాడారు. అలాగే కృత్రిమ మేధ (ఏఐ)తో విద్యా బోధన సామర్థ్యం పెంచుకోవాలని సూచించారు. అంతేకాక ఉపాధ్యాయులు అనుభవాత్మక బోధనా పద్ధతి అవలంభించడం అవసరం అన్నారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జోగా చంద్రశేఖర్ 6వ మరియు 7వ తరగతులకు సంబంధించిన నూతన పాఠ్య పుస్తకాల విషయంలో తమ అనుభవం ఆధారంగా తయారు చేయాలి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బయాలాజికల్ టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నీలకంఠ మారుతున్న 6,7,8 తరగతులలో ఉన్న సైన్స్ భావనలను ప్రయోగ పూర్వకంగా ఎలా చెప్పాలో ఇక్కడ ప్రాక్టికల్‌గా నేర్పుతున్నాం అన్నారు. ఫోరమ్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఉపాధ్యాయుల వృత్తి అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, ప్రాక్టికల్స్ ద్వారా, సాంకేతికత ద్వారా బోధన మరింత ప్రభావవంతంగా మారుతుందని అన్నారు. ప్రధానంగా రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో బోధనా సామగ్రి తయారీ, పాఠ్య ప్రణాళికలు, ప్రజెంటేషన్లు, పోస్టర్లు, విద్యా వీడియోల తయారీ, మూల్యాంకన సౌలభ్యం, తక్కువ సమయంలో ఎలా పిల్లలకు ఎలా అర్థం అయ్యేలాగా చెప్పడానికి వ్యూహాలు, నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థులకు అనుకూల బోధన పద్ధతులు గురించిన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఉమ, అకాడమిక్ కన్వీనర్ జాకీర్ అహ్మద్, విశాఖ జిల్లా అధ్యక్షులు ఎం.వి.విశ్వేశ్వరరావు, సురేంద్ర, వేణు గోపాల్ రావు, ఆర్పీ డేవిడ్, సజీవ రాజు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు అందరూ పెద్ద వాల్తేరులో ఉన్న బయోలాజికల్ పార్క్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న ఔషధ మొక్కలు గురించి డాల్ఫిన్ నేచర్ కన్సర్వేషన్ సొసైటీ వ్యవస్థాపకులు రామమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు మంగతాయారు వివరించారు.

అలాగే గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్య దర్శి జెవి రత్నం పర్యావరణ కాలమానిని ఆధారంగా చేసుకుని పర్యావరణ దినోత్సవాలు నిర్వహించాలని కోరారు. అందరికీ కారణానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువకుడి దహనకాండకు వాసుపల్లి రూ. 10 వేలు సాయం

## - పిల్లల చదువుకు అండగా ఉంటా

## - దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దాతృత్వం


**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఇసుకతోట జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో దక్షిణ నియోజకవర్గం 32వ వార్డుకు చెందిన యువకుడు మృతిపై మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ వార్డు అధ్యక్షుడు రాజారెడ్డి ద్వారా విషయం తెలుసుకొని ఇంటి పెద్దన్నగా వెళ్లి దహన ఖర్చులకు రూ.10,000 ఆర్థిక సాయం చేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆయన ఇద్దరు పిల్లల చదువులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. శుభకార్యాలలో లేబర్ వృత్తిలో పనిచేసుకుంటున్న యువకుడు కొండాపు రాజేష్ రెడ్డి అకాల మరణం చెందడంతో ఇద్దరు పిల్లలతో కుటుంబం చిన్నాభిన్నమైందన్నారు. పేద కుటుంబంపై విధి ప్రాణం తీసుకుందని వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అండగా నిలిచారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అత్యధిక శాతం యువత ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. నగరంలో ప్రభుత్వ వైఫల్యం కారణంగానే అస్తవ్యస్తంగా ట్రాఫిక్ వ్యవస్థ ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీంలకు చలానాలకు పరిమితమవుతున్నారే తప్ప రోడ్డు భద్రత విషయం గాలికి వదిలేసారు అని అన్నారు. రద్దీ ప్రాంతంలో గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడం, భారీ వాహనాలు ప్రవేశాలు పోలీసుల నిర్లక్ష్యమే కారణమన్నారు. జాతీయ రహదారిపై ట్యాంకర్ యువకుడి బైక్ను ఢీకొని రాజేష్ రెడ్డి పై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడని వాసుపల్లి



ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు పిల్లలు భార్యతో కూలి పని చేసుకుంటూ సంపాదించిన దానిలోనే సంతోషంగా జీవిస్తున్న ఆ పేద కుటుంబంపై విధి వక్రీకరించిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

# మంథా వారి వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు

## - కేరళలో జరిగిన మంథా ఫణి కుమార్ కుమార్తె వివాహంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంథా ఫణి కుమార్ కుమార్తె వివాహ వేడుక కేరళలోని చెంగనూరులో అత్యంత వైభవంగా జరిగింది.

ఈ శుభకార్యానికి అమలాపురం శాసనసభ్యులు అయి తాబత్తుల ఆనందరావు ప్రత్యేకంగా హాజరయ్యారు. నూతన వధూ వరులను ఎమ్మెల్యే ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పొలమూరి ధర్మపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా స్వయం సహాయక బృందాలకు గుడ్ న్యూస్ చెప్పిన సీతక్క



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం యజ్ఞంలా తామంతా పని చేస్తున్నామని వివరించారు. మహిళలు పేదరికం నుంచి బయట పడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆర్థికంగా మహిళలను ఎదిగేలా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 40 శాతం పంట కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. ఈ ఏడాది రూ. 26 వేల కోట్లకు పైగా మహిళలకు బ్యాంకు రుణాలుగా అందిస్తున్నట్లు మంత్రి సీతక్క వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతలో ఇది ఒక మైలురాయి అని అభివర్ణించారు. ఇది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో మహిళలకు పట్టుమని రూ. పది వేల లోన్ ద్వారా లభించేవి కాదన్నారు. ఇప్పుడు అదే మహిళలకి బ్యాంకులు లక్షలాది రూపాయలు లోన్ రూపంలో అందిస్తున్నాయని వివరించారు. పేదరికం వల్లే తాను నక్సలైట్లలో చేరానని ఈ సందర్భంగా సీతక్క గుర్తు చేసుకున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడి కారణంగా సామాన్యులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధ చూడ లేక తాను తుపాకీ పట్టానని వివరించారు. ఆ అనుభవంతోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు కల్పించాలనే సంకల్పంతో తాము పని చేస్తున్నామని మహిళా స్వయం సహాయక బృందాలకు మంత్రి సీతక్క తెలిపారు. ఇప్పటి వరకు అర్హత గల మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కల్పించామన్నారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతున్నామని వివరించారు. మహిళలపై భారాన్ని దించేందుకు వడ్డీ లేకుండా రెట్టింపు లోన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులకు రీ పేమెంట్ బాగా చేస్తున్నారంటూ మహిళా సంఘాలపై ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రశంసలు కురిపించారు. నిర్మల్ జిల్లా జీరో ఎన్‌పీఏ సాధించిందని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ విజయలక్ష్మిని మంత్రి సీతక్క అభినందించారు. నిర్మల్ జిల్లా తరహాలోనే అన్ని జిల్లాలు వంద శాతం బ్యాంకులకు రీపేమెంట్ చేయాలని సూచించారు. బ్యాంకర్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టాలని మహిళా సంఘాలకు మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు సరళమైన పద్ధతిలో లోన్లు ఇవ్వాలని ఈ సందర్భంగా బ్యాంకర్లకు మంత్రి సూచించారు. బ్యాంకులకు తాము గ్యారెంటీ ఇస్తున్నామని చెప్పారు. పూర్తిస్థాయిలో రీపేమెంట్ చేసే బాధ్యత తమదన్నారు. వ్యక్తులకు లోన్ ఇస్తే ఎగ్గొట్టే ప్రమాదం ఉంటుందని.. అదే మహిళా శక్తికి సహకరిస్తే మీ నగదుకు భద్రత లభిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు.

# డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్‌కు వినతి



**వరదయ్యపాలెం, (రాజధాని వార్తలు):** మండల కేంద్రమైన వరదయ్యపాలెం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ముగాల వెంకయ్య వినతి పత్రం అందజేశారు. ఈ అంశంపై గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజాదర్బార్ కార్యక్రమంలో వినతి అందజేయగా, సీఎం కార్యాలయం స్పందించి ప్రత్యేక ప్రభుత్వ పరిశీలకుల బృందం వరదయ్యపాలెంలో పర్యటించగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, స్థానిక నాయకులతో మౌళిక సదుపాయాలపై చర్చలు జరిపి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. తాజాగా మరోసారి ఇదే అంశాన్ని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యాభివృద్ధికి మంత్రి లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు చూసిన స్థానికులు మంత్రిని అభినందిస్తున్నారు. వరదయ్యపాలెంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు త్వరలోనే సాధ్యమవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాలయ్య కోసం హిందీ బ్యూటీ.. మరిన్ని ఛాన్సులు పక్కానా?




నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ NBK111పై ఇప్పటికే ఆడియన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీర సింహారెడ్డి తర్వాత ఆ ఇద్దరి కాంబో మళ్లీ రిపీట్ అవుతుండటంతో ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఆ సినిమాకు సంబంధించిన స్పెషల్ సాంగ్ వార్త ఇప్పుడు నందమూరి అభిమానుల్లో మరింత హైప్ పెంచుతోంది. చిత్రంలో ఓ మాస్ స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీని తీసుకున్నట్లు సమాచారం. రాక్ స్టార్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నర్గీస్, ఇటీవల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీలో కూడా కనిపించారు. ఇప్పుడు బాలయ్య సరసన ఐటెం సాంగ్ చేయడానికి సిద్ధమవడం ఆసక్తికరంగా మారింది. సమాచారం ప్రకారం, ఆ స్పెషల్ సాంగ్ షూటింగ్ ను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన భారీ సెట్‌లో మే 8 నుంచి ప్రారంభించనున్నారట. బాలయ్య మాస్ స్టెప్పులు, నర్గీస్ ఫక్రీ గ్లామర్ కలిస్తే ఆ పాట థియేటర్లలో అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా బాలకృష్ణ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌కు ఎప్పుడూ ప్రత్యేకమైన క్రేజ్ ఉండటంతో ఆ పాటపై కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దర్శకుడు గోపీచంద్ మలినేని గతంలో వీరసింహారెడ్డిలో కూడా ప్రత్యేక పాటను గ్రాండ్‌గా తెరకెక్కించి ఆకట్టుకున్నారు. ఈసారి మరింత స్టైలిష్‌గా, మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ సాంగ్‌ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సంగీత దర్శకుడు తమన్ పాటకు హై ఎనర్జీ బీట్ సిద్ధం చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇక హీరోయిన్ విషయంలో కూడా పలు మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. మొదట ఆ చిత్రంలో హీరోయిన్‌గా నయనతారను అధికారికంగా ప్రకటించారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. అయితే డేట్స్ సమస్యలు, రెమ్యునరేషన్, ప్రమోషన్స్‌కు సంబంధించిన కొన్ని అంశాల కారణంగా ఆమె ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్లు, దీంతో మేకర్స్ వెంటనే టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్‌ను ఫైనల్ చేసినట్లు సమాచారం. గతంలో బాలయ్యతో కలిసి భగవంత్ కేసరిలో నటించిన కాజల్‌కు మంచి రెస్పాన్స్ రావడంతో ఆ జోడీని మళ్లీ రిపీట్ చేస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ లో బాలయ్య, కాజల్‌పై కీలక సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతున్నట్లు సమాచారం. ఇక సినిమా విషయానికొస్తే.. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట్ సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యాక్షన్, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఆ సినిమా వచ్చే ఏడాది భారీ స్థాయిలో విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక నర్గీస్ ఫక్రీ.. బాలయ్య మూవీలోని స్పెషల్ సాంగ్ తర్వాత టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు అందుకుంటుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సందీప్ కిషన్ 'పవర్‌పేట' గ్లింప్స్.. ఈ మాస్ ఎంట్రీ అరాచకం




టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త సినిమా 'పవర్‌పేట' గ్లింప్స్ విడుదలైంది. కృష్ణ చైతన్య దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై మొదటి నుంచి ఒక రకమైన పాజిటివ్ బజ్ ఉంది. లేటెస్ట్‌గా విడుదలైన విజువల్స్ చూస్తుంటే, సందీప్ కిషన్ ఈసారి ఒక పక్కా లోకల్ మాస్ క్యారెక్టర్‌లో పవర్ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇవ్వబోతున్నారని అర్థమవుతోంది. పీరియడ్ డ్రామాగా, ఏలూరు నేపథ్యంలో సాగే ఈ పొలిటికల్ థ్రిల్లర్ గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అసలు విషయం ఏంటంటే, గ్లింప్స్‌లో సందీప్ కిషన్ లుక్, ఆయన చెప్పిన డైలాగులు ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సందీప్ ఇందులో సేనాపతి రవి అనే పాత్రలో కనిపించబోతున్నాడు. "అడవిలో సింహం ఉచ్చ పోసి ఇది నా చోటు అని చెబుతుంది.. ఇక్కడ ఉచ్చ పోయిస్తే కానీ ఈ చోటు నీది కాదు" అంటూ ఆయన చెప్పిన డైలాగ్ సినిమాలో ఆ ర్రా వైబ్‌ని చూపిస్తోంది. గ్లింప్స్‌లో బాణసంచా కాలుస్తూ, స్పైసీ లుక్‌లో సందీప్ కనిపిస్తున్న తీరు చూస్తుంటే, ఆయన కెరీర్‌లోనే ఇది ఒక గుర్తుండిపోయే పాత్ర అయ్యేలా ఉంది. దర్శకుడు కృష్ణ చైతన్య టేకింగ్‌లో ఎప్పుడూ ఒక రకమైన ఫ్రెష్ నెస్ ఉంటుంది. ఏ సినిమా చేసినా అందులో లోకల్ నెటివిటీని, రా పాలిటిక్స్‌ను చాలా సహజంగా చూపిస్తారు. 'పవర్‌పేట' గ్లింప్స్‌లో కూడా అదే కనిపిస్తోంది. పవర్ స్ట్రగుల్ వ్యక్తిగత గౌరవం చుట్టూ తిరిగే ఈ కథలో మాస్ ఎలిమెంట్స్‌ను పక్కాగా బ్యాలెన్స్ చేయనున్నారట. మణిశర్మ అందించిన నేపథ్య సంగీతం ఈ గ్లింప్స్‌కు ఒక రేంజ్ ఎలివేషన్ ఇచ్చింది. విజువల్స్ పరంగా మది సినిమాటోగ్రఫీ చాలా రిచ్‌గా ఉంది. సినిమాలో 'ప్రేమ, గౌరవం, పాలిటిక్స్' అనే థీమ్స్‌ను హైలెట్ చేయనున్నట్లు ఇదివరకే అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తో హింట్ ఇచ్చారు. అధికారం కోసం ఒక సామాన్యుడు చేసే పోరాటం, అందులోని లోటుపాటులను దర్శకుడు తనదైన శైలిలో అగ్రెసివ్‌గా ప్రెజెంట్ చేయనున్నట్లు తెలుస్తోంది. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా క్వాలిటీ విషయంలో ఎక్కడా తగ్గలేదని గ్లింప్స్ చూస్తేనే అర్థమవుతోంది. సందీప్ కిషన్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ విజువల్స్‌తో సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. కృష్ణ చైతన్య మార్క్ మాస్ మేకింగ్, సందీప్ కిషన్ పవర్ ఫుల్ పర్ఫార్మెన్స్‌తో 'పవర్‌పేట' ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా రాబోతున్నట్లు అర్థమవుతుంది. కంటెంట్ మీద గ్రిప్ ఉన్న దర్శకుడు కావడంతో ఈసారి సందీప్ కిషన్‌కు ఒక సాలిడ్ హిట్ పడటం ఖాయమని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ ఏలూరు పొలిటికల్ ఆటలో సేనాపతి రవి ప్రయాణం ఎలా ఉండబోతుందో తెలియాలంటే మరికొన్ని అప్‌డేట్స్ వచ్చే వరకు వేచి చూడాలి. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ పనులను పూర్తి చేసి విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.


# 'పెద్ది' ప్రీ రిలీజ్.. హైప్ డబుల్ అయ్యేలా ప్లాన్?



మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, పోస్టర్స్, టీజర్ ప్రేక్షకుల్లో మంచి హైప్ క్రియేట్ చేయగా.. ఇప్పుడు సినిమా ప్రమోషన్స్‌ను కూడా అదే రేంజ్‌లో గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను భారీ స్థాయిలో నిర్వహించి సినిమాపై ఉన్న హైప్‌ను డబుల్ చేసేలా మేకర్స్ భావిస్తున్నారని తెలుస్తోంది. వరల్డ్ వైడ్‌గా సినిమా జూన్ 4న రిలీజ్ కానుండగా.. జూన్ 2న హైదరాబాద్‌లో పెద్ది ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. అయినప్పటికీ అభిమానుల్లో మాత్రం ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ ఫ్యాన్స్ ఆ ఈవెంట్‌పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున డిస్కస్ చేసుకుంటున్నారు. డేట్, వెన్యూ దాదాపు ఫిక్స్ అయ్యాయంటూ పోస్టులు వైరల్ చేస్తున్నారు. ఇక సినిమా గ్రామీణ క్రీడల నేపథ్యంలో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా కావడంతో.. అదే థీమ్‌ను రిఫ్లెక్ట్ చేసేలా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను డిజైన్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. స్టేజ్ డిజైన్ నుంచి ఎంట్రీల వరకు ప్రతిదీ విలేజ్ స్పోర్ట్స్ కాన్సెప్ట్‌కు తగ్గట్టుగా ఉండేలా ప్రత్యేకంగా రెడీ చేస్తున్నారని సమాచారం. అభిమానులకు కొత్త ఎక్స్పీరియన్స్ కలిగించేలా ఆ వేడుకను విజువల్ ఫీస్ట్‌గా మార్చేందుకు టీమ్ ఏర్పాట్లు చేస్తోందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఆ భారీ ఈవెంట్ కు వేదికగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియాన్ని సెలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఎన్నో సినిమా ఈవెంట్లు, పొలిటికల్ మీటింగ్స్ సక్సెస్ ఫుల్‌గా నిర్వహించిన ఆ స్టేడియంలో భారీ సంఖ్యలో అభిమానులు హాజరయ్యే అవకాశం ఉండటంతో.. పెద్ది టీమ్ కూడా ఇదే వేదికను ఫైనల్ చేసినట్లు ఇండస్ట్రీ టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా రామ్‌చరణ్ అభిమానులు వేలాదిగా వచ్చే అవకాశం ఉండటంతో పెద్ద వేదిక అవసరమని భావించినట్లుగా తెలుస్తోంది. అంతేకాదు.. ఆ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

మేకర్స్ ఆ వేడుకను కేవలం సినిమా ప్రమోషన్ ఈవెంట్‌గా కాకుండా.. అభిమానులకు ఓ మెగా సెలబ్రేషన్‌లా మార్చాలని భావిస్తున్నారట. ఆ ఈవెంట్ ద్వారా సినిమాపై మరింత హైప్ తీసుకు రావడమే టార్గెట్‌గా పెట్టుకున్నారని సమాచారం. ఇప్పటికే పెద్ది నుంచి విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి స్పందన రావడంతో.. సినిమా విడుదలపై కూడా ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. విలేజ్ బ్యాక్ డ్రాప్, స్పోర్ట్స్ ఎలిమెంట్స్, రామ్ చరణ్ మాస్ లుక్.. అన్నీ కలిసి సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ మూవీ టీమ్ ప్రమోషన్స్‌ను మరింత స్పీడప్ చేస్తుండగా.. ఇప్పుడు అందరి దృష్టి ప్రీ రిలీజ్ ఈవెంట్ అధికారిక ప్రకటనపైనే నిలిచింది.

# తగ్గిన సమంత 'బంగారం' .. ఒరిజినల్ రీజన్ ఇదేనా?



స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ మా ఇంటి బంగారంపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. చాలా కాలం తర్వాత సమంత పూర్తి స్థాయి పవర్ ఫుల్ రోల్‌లో కనిపించనున్న ఆ సినిమాపై అభిమానుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కిస్తున్న ఆ చిత్రాన్ని సమంత తన సొంత నిర్మాణ సంస్థపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై మంచి హైప్ తీసుకొచ్చింది. సాధారణ గృహిణిలా కనిపించే మహిళ.. అవసరమైతే ఎంతటి పరిస్థితినైనా ఎదుర్కొనే పవర్ ఫుల్ లేడీగా మారే పాత్రలో సమంత కనిపించనుందనే టీజర్ ద్వారా క్లారిటీ వచ్చేసింది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లో సమంత లుక్ అభిమానులను ఆకట్టుకుంది. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, ఉమెన్ ఓరియంటెడ్ స్టోరీతో చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు రీసెంట్‌గా మేకర్స్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. నిజానికి ఆ చిత్రాన్ని మే 15న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ ఇప్పుడు రిలీజ్ డేట్ ను జూన్ 19కు మార్చినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అదే సమయంలో వాయిదా వేయడానికి ఐపీఎల్ కారణమని మూవీ టీమ్ చెబుతోంది. ఐపీఎల్ సీజన్ సమయంలో థియేటర్లకు ప్రేక్షకుల రాక తగ్గే అవకాశం ఉండటంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా పెద్ద సినిమాలు, కుటుంబ ప్రేక్షకులను టార్గెట్‌గా పెట్టుకున్న చిత్రాలపై ఐపీఎల్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటుందని అంతా భావిస్తుంటారు. అయితే ఇప్పుడు నెట్టింట మరో టాక్ వినిపిస్తోంది. ఐపీఎల్ కారణం కేవలం ఒక ఎక్స్క్యూస్ మాత్రమేనని ప్రచారం జరుగుతోంది. అసలు సమస్య థియేటర్లు దొరకకపోవడమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం భారీ సినిమాల పోటీ, థియేటర్ల కేటాయింపు సమస్యల కారణంగా మా ఇంటి బంగారం మూవీకి సరైన రిలీజ్ ప్లానింగ్ కుదరలేదని అంటున్నారు.

ముఖ్యంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమా థియేటర్లపై భారీ ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో.. ఆ సినిమా రన్ పూర్తయ్యాక సమంత సినిమా విడుదల చేయాలని నిర్మాతలు భావించినట్లు టాక్ నడుస్తోంది. మంచి రిలీజ్ టైమ్ దొరికితేనే సినిమాకు కలెక్షన్లు స్ట్రాంగ్‌గా వచ్చే అవకాశం ఉందని మేకర్స్ లెక్కలు వేసుకుంటున్నారట. ఇక సమంత అభిమానులు మాత్రం సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గత కొంతకాలంగా లేడీ ఓరియెంటెడ్ కథలపై ఎక్కువగా దృష్టి పెడుతున్న సమంత.. మా ఇంటి బంగారం చిత్రంతో మరోసారి తన యాక్టింగ్‌లోని మరో యాంగిల్‌ను చూపించేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. విడుదల లేట్ అయినా సరే.. మంచి కంటెంట్‌తో వస్తే సినిమా కచ్చితంగా ఆకట్టుకుంటుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది.

# వైసీపీ బిఎల్ఏలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి - పార్టీ బలోపేతం తమ లక్ష్యం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వైసీపీ పార్టీ బలోపేతమే తామందరి లక్ష్యంగా పని చెయ్యాలని, మాజీ మంత్రి, వైసీపీరాజ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిఅన్నారు. బుధవారం నెల్లూరు లోని ఆయన నివాసంలో జరిగిన కోవూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలకి సంబంధించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో వైసీపీ అధికారములోకి వచ్చేది తథ్యం అని క్షేత్ర స్థాయిలో వైసీపీ నేతలు కార్యకర్తలు సైనికుల పని చెయ్యాలని ప్రసన్న సూచించారు. వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకే ఈ బి ఎల్ ఏ సమావేశం నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతి రావు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి, ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు మవులూరు శ్రీనివాసులురెడ్డి, బుచ్చి రూరల్ పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, బుచ్చి మున్సిపాలిటీ అధ్యక్షులు షేక్ షాహుల్ విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీల ఇన్చార్జ్ కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనపల్లి ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వేమారెడ్డిని పరామర్శించిన మాజీమంత్రి నల్లపరెడ్డి





**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వేమారెడ్డి శివకుమార్ రెడ్డి ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మాజీ మంత్రి రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి బుధవారం పరామర్శించారు. కోవూరు పట్టణం, శాంతినగర్‌లోని స్వగృహంలో ఉన్న శివకుమార్ రెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ప్రసన్న ఆరా తీశారు. ఆయన వెంట మండలం వైసీపీ అధ్యక్షులు అత్తపల్లి అనూప్ రెడ్డి, జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు శివుని నరసింహ రెడ్డి వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి, జడ్పీటీసీ కవరగిరి శ్రీలత, ఎస్టీ వైసీపీ నేత కవరగిరి ప్రసాద్, స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం ఆర్డీవో సస్పెన్షన్ ఎత్తివేత



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుచే సస్పెన్షన్‌కు లోనైన పెద్దాపురం ఆర్డీవో కే శ్రీ రమణి సస్పెన్షన్ ఉత్తర్వులు ఎత్తివేస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సామర్లకోట మండలం వేట్లపాలెం సూర్య ఫైర్ వర్క్స్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన పేలుడు సంఘటనలో సుమారు 20 మంది మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఘటన చోటు చేసుకున్న రోజే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, హోంమంత్రి అనిత తదితర బృందం హుటాహుటిన సంఘటన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రధాన బాధ్యులుగా పెద్దాపురం ఆర్డీవో కే శ్రీ రమణి, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజులను బాధ్యులను చేస్తూ సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. అయితే కాకినాడ రెవిన్యూ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌లోకి సామర్లకోట మండలాన్ని విలీనం చేసిన కొద్ది రోజుల వ్యవధిలోనే ఈ ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంఘటన స్థలాన్ని సందర్శించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అప్పటి పెద్దాపురం ఆర్డీవోగా పనిచేసిన శ్రీ రమణిని సహా పలువురిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా, తాజాగా ఆర్డీవో శ్రీ రమణిపై విధించిన సస్పెన్షన్‌ను ప్రభుత్వం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమెను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ పరిణామంపై రెవిన్యూ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రమాదానికి ముందు పరిపాలనా మార్పులు చోటు చేసుకోవడం, అనంతరం సస్పెన్షన్ చర్యలు, ఇప్పుడు వాటి రద్దు వంటి పరిణా మాలు స్థానిక అధికారుల్లో అనేక ప్రశ్నలకు దారి తీస్తు న్నాయి. భవిష్యత్తులో రెవిన్యూ పరంగా ఎవరిపై చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. పెండింగ్ ఎంక్వయిరీ కింద సస్పెన్షన్‌ను ఎత్తి వేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. అయితే తదుపరి ఆమె ఎక్కడ విధులు నిర్వహించాలో మాత్రం ఉత్తర్వుల్లో పేర్కొనక పోవడం విశేషం.

# రెండు దశాబ్దాల తరువాత ఆత్మీయ కలయిక



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట జెడ్‌పీజీహెచ్ పాఠశాలలో 2006-2007వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలిశారు. సుమారు రెండు దశాబ్దాల తరువాత ఆహ్లాదకర వాతావరణంలో వారు రోజంతా గడిపి పాఠశాలకు అవసరమైన ఫ్యాన్లను విరాళంగా అందజేసారు. ఎంతో కాలం తర్వాత స్నేహితులతో కలిసి ఆనందభరితమైన, మధురమైన క్షణాలను వారు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు నాగవేణి, మీనా మాధురి, నాగమణి, అరుణ కుమారి, వరలక్ష్మి, ఝాన్సీ, వాణి ప్రభ, ప్రభారాణి, కృష్ణవేణి, దయామణి, సుజాతలు హాజరై పూర్వ విద్యార్థులను అభినందించి, ఆశీస్సులు అందించారు. ఈ స్నేహ సమ్మేళనం అందరికీ చిరస్మరణీయంగా నిలిచిందనీ, పాత జ్ఞాపకాలను మళ్లీ మధురంగా గుర్తు చేసిందని పూర్వ విద్యార్థులు అన్నారు.

# అలగానిపాడు ఆర్టీసీ బస్సులను యధాప్రకారం నెల్లూరు డిపోకు మార్చండి

## - ఆర్ టీ సి ఆర్ ఎంకు అలగానిపాడు ప్రజలు వినతి





**విడవలూరు, (రాజధాని వార్తలు):** అలగానిపాడు గ్రామానికి నడుస్తున్న ఆర్‌టీసి బస్సులు ను నెల్లూరు 2డిపో నుండి కావలి డిపోలో మార్చడం పట్ల గ్రామప్రజలుకు నెల్లూరు ప్రయాణంలో జాప్యం జరిగి సకాలములో గమ్యానికి చేరుకోలేక తీవ్ర నష్టానికి గురి అవుతున్నామని ప్రజలు నెల్లూరు ఆర్ఎం అధికారిణికి విన్నవించారు. నానా ఇబ్బందులకు గురి కాకుండా ఉండాలంటే యధా ప్రకారం నెల్లూరు డిపోలోనే ఉంచి బస్సులను నడపాలని కోరారు. అదేవిదంగా రెండు బస్సు సర్వీస్లు ఏళ్ల తరబడి ఉన్నాయని వీటిని ఇలానే కొనసాగించాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులతో పాటు దినసరి కూలీలు నిత్యం పదుల సంఖ్యలో నెల్లూరుకు వెళుతుంటారు. రవాణా సౌలభ్యం దృష్ట్యా నెల్లూరు 2 డిపోను తీసివేసి అందులోని బస్సులను కావలి డిపోలకు అప్పగించడం వంటి చర్యలు తీసి వేసి నెల్లూరు డిపోలోనే విలీనం చెయ్యాలని అన్నారు. అందులో భాగంగా అలగానిపాడు, విడవలూరు బస్సులను కావలి డీపోకు మారుస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేసారు. నెల్లూరు నుంచి విడవలూరు మండలంలో వివిధ గ్రామాలకు సుమారు 30-40 కి.మీ. దూరం. అదే కావలికి అయితే 70-100 కి.మీ. దూరం పెరుగుతుందని అన్నారు. కావలి డిపోకు మారిస్తే సకాలంలో బస్సులు రాలేకపోతే మేము విధులు, ఇతర పనులకు చేరుకోలేక ఇబ్బందులు పడే సమస్య ఎదురు అవుతోందని అన్నారు. ఆర్టీసీ బస్సులు గురించి ఏదయినా సమస్యలు తలెత్తినప్పుడు కావలికి వెళ్లాలంటే కష్టంగా ఉంటుందని, ప్రయాసలతో కూడిన అంశం అన్నారు. ఇటీవల విడవలూరు మండలం రామతీర్థం బస్సులను కావలి డిపోకు మార్చి చార్ట్ వేసి మళ్ళీ రద్దు చేశారు. ఫ్రీ బస్సులకు ముందు రాజుపాలెం నుంచి ఊటుకూరుకు సుమారు 70 ఆటోలు ఉండేవి. ఇప్పుడు ఆటోలు కూడా సరిపడా లేదు ప్రజలు పూర్తిగా ఆర్టీసీ బస్సులపై ఆధార పడ్డారు. ప్రతి బస్సు రద్దీగా వెళుతుంది. కావలికి మారిస్తే గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడాల్సిన దీన పరిస్థితి ఉందన్నారు. కావున తమరు దయ ఉంచి వాస్తవాలను పరిశీలించి, ప్రయాణికుల ఇబ్బందులను గమనించి విడవలూరు మండలం బస్సులను కావలి డిపోకు కాకుండా నెల్లూరు 1 డిపోలో ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ ఎంపీటీసీ శీలు రవి, స్థానిక నాయకులు, ప్రజలు, తదితరులు ఉన్నారు.

# కండక్టర్ ప్రసాద్‌కు పదవీ విరమణ సన్మానం చేసిన అలగానిపాడు ప్రజలు



**విడవలూరు, (రాజధాని వార్తలు):** విడవలూరు మండలం అలగానిపాడు ఆర్టీసీ బస్సు కండక్టర్ కుంచాపు ప్రసాద్‌కు బుధవారం అలగానిపాడు గ్రామస్తులు చిరు సన్మానం చేశారు. పదవీ విరమణ పురస్కరించుకొని చివరి వర్కింగ్ డే సందర్భంగా గ్రామస్తులు విధుల్లో ఉన్న ఆయనకు పూలమాల, శాలువా కప్పి పలువురు ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ కండక్టర్ విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. 36 ఏళ్ల సర్వీస్‌లో 30 ఏళ్ళు అలగానిపాడు బస్సు కండక్టర్‌గా సేవలను అందించారు. ప్రతి నిత్యం ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి సహకరించడము. మంచిగా గౌరవంగా మాట్లాడం సమాదానం చెప్పడంలాంటి చర్యలు వల్ల ప్రసాద్ ప్రజా మన్నలను పొందారు. ప్రయాణికులతో విసుగు చెందకుండా ఓపికతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. తనకు అప్పగించిన విధుల్లో అంకిత భావంతో పని చేశారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితం సుఖమయం కావాలని మనసారా కోరుకుంటూ ఆయన సేవలను గుర్తుకు తెచ్చుకొని అందరూ ఆయన్ని అభినందనలుతెలిపి, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ శీలు రవి, మల్లికార్జున, మోహన్ బాబు, రవి, మల్లికార్జున, మనోజ్, శీను, వెంకటేశ్వర్లు, జూ.సుధీర్, కృష్ణ తదితరులు స్థానిక ప్రజలు అభినందనలు పాల్గొని అభినందనలు తెలిపారు.

# 15 నుంచే సాగు నీరు విడుదల

## - రైతులకు వేగంగా విత్తన పంపిణీ - సేంద్రియ సాగులోకి మరిన్ని పంటలు - మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ - వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోళ్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఈ ఏడాది మే 15 నుంచే రైతులకు సాగు నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో.. రైతులకు వేగంగా విత్తనాలు పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు వ్యవసాయ శాఖకు స్పష్టం చేశారు. విత్తన సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులతో బుధవారం సీఎం సమీక్ష జరిపారు. ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్‌పామ్ తదితర పంటల కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 'మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానున్నది. రైతులకు నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖలు చర్యలు తీసుకోవాలి. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ధరలు దక్కేలా చూడాలి. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంట ఉత్పత్తులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుంది. మరిన్ని పంటలను ప్రకృతి సేద్య విధానంలో సాగు చేసేలా ప్రోత్సహిస్తే.. రైతులకు ప్రయోజనం కలుగుతుంది. సేంద్రియ సాగుకు కంపోస్టు ఎరువు సరఫరా అయ్యేలా చూడాలి. ఈ ఏడాది 42.06లక్షల టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నందున మొక్కజొన్న సహా, ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలి' అని సూచించారు. అరటి, ఆయిల్‌పామ్, మిర్చి, కోకో వంటి పంటలకు ధరల సమస్య లేదని, రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు సీఎంకు చెప్పగా, మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. వచ్చే పంట కాలానికి 7.5 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నాఫెడ్ నుంచి మినుములు, ఇతర వాణిజ్య పంటలు కొనుగోలు చేస్తున్నామని సమీక్షలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సీఎంకు తెలిపారు. ప్రీ మాన్సూన్ డ్రై స్పెల్ (పీఎండీఎస్) పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకంపై కేంద్రంతో మాట్లాడాలని మంత్రి, అధికారులకు సీఎం సూచించారు.

# ప్లాస్మా టెక్నాలజీ ద్వారా చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం

## - రోజుకు 10 టన్నుల వ్యర్థాలు ప్రాసెసింగ్





**అమలాపురం, (రాజధాని వార్తలు):** ప్లాస్మా టెక్నాలజీ ద్వారా చెత్తను, హానికరమైన వ్యర్థాలను బూడిదగా మార్చడం, ఆధునిక పర్యావరణహితమైన వ్యర్థాల నిర్వహణ పద్ధతి ద్వారా శాశ్వత పరిష్కారమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డంపింగ్ యార్డ్ వద్ద సుమారు రూ.5 కోట్ల వ్యయంతో ప్లాస్మా టెక్నాలజీతో వ్యర్థాల నిర్మూలనకు నూతనంగా ఏర్పాటు చేసిన యూనిట్‌ను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బుధవారం ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా పదార్థాలు ఘన, ద్రవ, వాయు రూపాల్లో ఉంటాయని ప్లాస్మా అనేది నాల్గవ రూపమని అత్యధిక ఉష్ణోగ్రత వద్ద వాయువును మండించినప్పుడు అది ప్లాస్మాగా మారుతుందన్నారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ద్వారా హానికరమైన వ్యర్థాలు మిక్స్ డ్రైవ్ వేస్ట్ ప్రాసెసింగ్ చేసేందుకు వీలుగా ప్రతిరోజు 10 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసే యూనిట్‌ను నెలకొల్పడం జరిగిందన్నారు. దీనికి ఎటువంటి గ్యాస్, కరెంటు అవసరం లేదని లోపల మిషనరీ పని చేయడానికి బర్నింగ్‌కు మాత్రమే కరెంటు అవసరమన్నారు. బర్నింగ్ ప్లాస్మా టార్చ్‌లను ఉపయోగించి దాదాపు ఉష్ణోగ్రతను సృష్టిస్తారన్నారు. బర్నింగ్ చాంబర్ క్లాస్మేట్ టెక్నాలజీ ద్వారా గాలిలో స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను లోపలికి పంపిస్తూ 850-1500 డిగ్రీల సెంటిగ్రేడ్ టెంపరేచర్‌తో 95% వేస్ట్ బర్నింగ్ అవుతుందని 5 శాతం మాత్రమే బూడిద వస్తుందన్నారు. బూడిద ద్వారా గ్యాస్ వస్తుందని ఫ్లూ గ్యాస్ నాలుగు రకాలుగా ఉంటుందన్నారు. గ్యాస్ దుమ్ము ధూళి 20 మైక్రాన్లు వేస్టును కిందకు నెడుతుందన్నారు. దీనిలో 195 బ్యాగులు ఉంటాయని వీటి ద్వారా 5 శాతం మైక్రాల డస్ట్ కలెక్ట్ అవుతుందన్నారు. నాలుగు దశలలో ప్యూర్ ఎయిర్ బయటకు వస్తుందన్నారు. ఈ ప్లాంట్ నందు 150 కెవిఏ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్లాంట్ అవసరాలకు 120 కె.వి.ఏ కెపాసిటీ సరిపోతుందన్నారు. ఆక్సిజన్ వచ్చి ఈ విపరీతమైన వేడి వల్ల చెత్తలోని అణువులు విచ్ఛిన్నమవుతాయన్నారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ లేదా మెడికల్ వేస్ట్ నేరుగా వాయువులుగా మరియు చిన్నపాటి బూడిదగా మారి పోతుందన్నారు. ఈ టెక్నాలజీ వల్ల చెత్త కుప్పలు ఉండ వని పెద్ద ఎత్తున భూమిని ఆక్రమించే డంపింగ్ యార్డ్‌ల అవసరం ఉండదన్నారు. సాధారణంగా చెత్తను తగలబెడితే విషవాయువులు వస్తాయని కానీ ప్లాస్మా పద్ధతిలో గాలి తక్కువగా ఉండటం వల్ల హానికరమైన పొగరాదన్నారు. తడి, పొడి చెత్తతో పాటు ప్రమాదకరమైన బయో - మెడికల్ వేస్ట్‌ను కూడా ఇది సురక్షితంగా నాశనం చేస్తుందన్నారు. దీనిని నడపడానికి నిపుణులైన సిబ్బంది అవసరమని మన దేశంలో కొన్ని ప్రధాన నగరాల్లో, మున్సి పాలిటీల్లో పైలట్ ప్రాజెక్టులుగా దీనిని ఉప యోగించటం జరుగుతుందన్నారు. చెత్త సమస్యకు ఇది ఒక శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, తాసిల్దార్ వి దివాకర్, మున్సిపల్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొడవలూరు కిసాన్ సెజ్ ప్రాంగణంలో మహానాడు కోసం ఘనంగా భూమిపూజ




**కొడవలూరు, (రాజధాని వార్తలు):** టీడీపీ స్థాపించి 44 ఏళ్ల పూర్తి అయినేపథ్యంలో నెల్లూరు జిల్లాలో తొలిసారిగా 27, 28, 29వ తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమానికి ముందస్తు చర్యగా బుధవారం భూమిపూజ వేడుకగా జరిగింది. కొడవలూరు మండలంలోని కిసాన్ సెజ్ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, టీడీపీ సీనియర్ నేతలు భారీగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేసి.. పసుపు పండుగ కోసం అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర రెడ్డి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు బీద రవిచంద్ర, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కురుగుండ రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, కావ్య కృష్ణారెడ్డి కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు మరియు కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులతో కలసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లక్షలాది మంది టీడీపీ కార్యకర్తలు నేతలు జరుగు మహానాడుకు హాజరు కానున్నారు.



అన్ని ఏర్పాట్లను వేమిరెడ్డి దంపతులు చొరవతో పర్యవేక్షణ చేస్తున్నారు. కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలములో చరిత్రలో తొలిసారి మహానాడు పెట్టడం పట్ల తెలుగు తమ్ముళ్లకు ఒక పండగ వాతావరణం నెలకొందని చెప్పవచ్చు. జిల్లాలో ఉన్న టీడీపీ శ్రేణులు అందరూ ఒకే వేదికపై చేరనున్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు సారధ్యములో మూడు రోజులు పాటు మహానాడు పండగ జరగనుంది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అందరి సహకారంతో విజయవంతం చెయ్యాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలు అందరికీ ఆదర్శం అని అన్నారు.

# జెడ్ బావరం వనువులమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన




**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, కరప మండలం జెడ్ బావరం గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ వనువులమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ గర్భగుడి రహదారి కంటే పల్లంగా ఉండటంతో భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని నూతన నిర్మాణ పనులను చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరప మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్, జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళి, చప్పిడి వెంకటేశ్వరరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస బాబా, పార్టీ సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ (పండు), దేవు వెంకన్న, జెడ్ బావరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గుణ్ణం ఉదయ శంకర్, పుల్లయ్య ప్రసాద్, నక్క సత్యనారాయణ (అమా కాస్), రెడ్డి ప్రసాద్, పబ్బినీడి మూర్తి, వంశీ, గుణ్ణం సీతారామయ్య, గొడ్డటిపాలెం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ వీరంరెడ్డి ముత్యాలరావు, గుబ్బల భాస్కర్, తోట కృష్ణ, తదితర కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# పాత్రలగడ్డలో "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం



**కరప, (రాజధాని వార్తలు):** ప్రభుత్వం చేపట్టిన "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం బుధవారం కరప మండలం పాత్రలగడ్డలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ భారత్, తహసిల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్, ఎంపీడీవో జటావల్లభుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుండి భూ పరిపాలనకు సంబంధించిన పిటిషన్లు స్వీకరించారు. మొత్తం ఐదు అర్జీలు అందగా, వాటిలో నాలుగు విస్తీర్ణ మార్పులకు సంబంధించినవి, ఒకటి సర్వే నంబర్ సవరణకు సంబంధించినదిగా అధికారులు తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని అధికారులు పేర్కొన్నారు. అందిన అర్జీలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పోలవరం నిర్వాసితులకు భారీ ఊరట

## - ఇళ్ల నిర్మాణ వ్యయం రూ.3.57 లక్షలకు పెంపు - భూమి కొనుగోలుకు రూ.2 లక్షల సాయం - ఓటీఎస్ కింద ఇక రూ.6.85 లక్షలు చెల్లింపు - సీఎస్ సాయిప్రసాద్ ఉత్తర్వులు

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర జీవన రేఖ పోలవరం ప్రాజెక్టు కోసం భూములిచ్చి నిర్వాసితులైన కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. సహాయ పునరావాస కాలనీల్లో ఇళ్లను సొంతంగా నిర్మించుకుంటున్నవారికి ఒక్కో గృహానికి ఇంతవరకు రూ. 2.85 లక్షలు చెల్లిస్తున్నారు. ఇటీవల ఈ ధరను ఆర్ అండ్ ఆర్ కమిటీ పరిశీలించి నిర్మాణ వ్యయాన్ని రూ. 3.57 లక్షలకు పెంచాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలుపడంతో ఈ మొత్తాన్ని సొంతంగా ఇల్లు కట్టుకుంటున్న నిర్వాసితులకు చెల్లించాలని ఆదేశిస్తూ జలవనరుల శాఖ బాధ్యతలు కూడా చూస్తున్న సీఎస్ సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. అదేవిధంగా ఇప్పుడు వారికి భూమి కొనుగోలుకు రూ.లక్ష చెల్లిస్తున్నారు. ఈ మొత్తాన్ని కూడా రెట్టింపు చేస్తూ రెండు లక్షలు ఇవ్వాలని సీఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్వాసిత కుటుంబాలకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) కింద రూ. 3.85 లక్షలు చెల్లిస్తున్నారు. ఈ మొత్తం చాలదని.. ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు త్యాగం చేసినవారికి మరింత సహకారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు భావించారు.



ఈ నేపథ్యంలో ఓటీఎస్ కింద చెల్లింపును రూ. 6.85 లక్షలకు పెంచేందుకు గత క్యాబినెట్ సమావేశం ఆమోద ముద్ర వేసింది. ఇప్పుడు సీఎస్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. దశాబ్దాలుగా నివసిస్తున్న ప్రాంతాన్ని ప్రాజెక్టు కోసం ఇచ్చిన నిర్వాసితులు సంతోషంగా సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లాలని ప్రభుత్వం భావిస్తోందని పోలవరం సహాయ, పునరావాస కమిషనర్ ప్రశాంతి విలేకరులతో అన్నారు. పునరావాస కార్యక్రమాలకు మరో రూ. 300 కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపారు.

# ఆందోళన చెందవద్దు.. మేం అండగా ఉంటాం

## - శ్రీతేజ్ కుటుంబ సభ్యులకు అల్లు అరవింద్, స్నేహారెడ్డి భరోసా



**సికింద్రాబాద్, (రాజధాని వార్తలు):** పుష్ప సినిమా రిలీజ్ సమయంలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ కుటుంబానికి తాము అండగా ఉంటామని, ఆందోళన చెందవద్దని సినీ నటుడు అల్లు అర్జున్ భార్య స్నేహారెడ్డి, ఆయన తండ్రి అల్లు అరవింద్ భరోసా ఇచ్చారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృత్యువాత పడగా ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడిన సంగతి విదితమే. శ్రీతేజ్ కుటుంబానికి ఇప్పటికే అండగా నిలిచిన అల్లు అర్జున్ ఫ్యామిలీ తాజాగా వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. శ్రీతేజ్ తండ్రి భాస్కర్, బాబాయి మల్లికార్జున్‌లతో అల్లు అరవింద్, స్నేహారెడ్డి చాలా సేపు మాట్లాడారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. అతడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, ముమ్ముందు మరింత మెరుగైన వైద్య చికిత్స అందించడం తదితర వివరాలు తెలుసుకునేందుకు శ్రీతేజ్ చికిత్స పొందుతున్న రిహాబిలిటేషన్ కో-ఆర్డినేటర్‌తో అల్లు అరవింద్, స్నేహారెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. శ్రీతేజ్‌కు ఎక్కడ మెరుగైన వైద్య చికిత్స అందించాల్సి ఉన్నా తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# సింగపూర్ మోడల్‌పై ఏపీ దృష్టి

## - 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం - జిల్లాల సమగ్ర పాలన, రియల్‌టైమ్ మానిటరింగ్, ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యం - జిల్లా కలెక్టర్ల మొదటి రోజు సమావేశంలో సింగపూర్ పర్యటన వివరాల్ని వివరించిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్



**అమరావతి, (రాజధాని వార్తలు):** సింగపూర్ పర్యటన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సంస్కరణలకు వేగం పెంచేందుకు 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సింగపూర్ పర్యటనపై సమగ్ర నివేదికను ఆయన సమర్పించారు. సింగపూర్ పర్యటన ద్వారా విలువైన సమాచారాన్ని తెలుసుకోగలిగామని, దీన్ని ఏపీలో అమలు చేసే దిశగా ముఖ్యమంత్రికి తమ అనుభవాల్ని నివేదించామని మంత్రి తెలిపారు.

సింగపూర్ పర్యటన... పరిపాలన, డిజిటల్ గవర్నెన్స్, శాఖల మధ్య సమన్వయం, ప్రజాకేంద్రీకృత సేవలపై విలువైన అవగాహన కల్పించిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆరుగురు సభ్యుల మంత్రివర్గ ప్రతినిధి బృందం ఏడు రోజుల పాటు సింగపూర్‌లో విస్తృత స్థాయి అధ్యయనం నిర్వహించిందన్నారు. నిపుణుల నేతృత్వంలోని సమావేశాలు, మంత్రులతో చర్చలు, కేస్ స్టడీలు, సిమ్యులేషన్ వ్యాయామాలు, మౌలిక సదుపాయాల క్షేత్ర పర్యటనల ద్వారా పాలనా వ్యవస్థల అమలు తీరు ప్రత్యక్షంగా పరిశీలించినట్లు చెప్పారు. "దార్శనికతకు క్రమశిక్షణతో కూడిన కాలపరిమితి అమలు జతకట్టినప్పుడే పాలన ఫలిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో నాయకత్వం, విజన్ ఉన్నాయి. ఇప్పుడు అమలు యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది" అని మంత్రి స్పష్టం చేశారు.

**'హోల్ ఆఫ్ గవర్నమెంట్' మోడల్ అధ్యయనం**

సింగపూర్‌లో శాఖల మధ్య నిరంతర సమన్వయం, డేటా సమీకరణ, రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా ప్రజాసేవలు వేగంగా అందుతున్నాయని మంత్రి తెలిపారు. అక్కడి "హోల్-ఆఫ్-గవర్నమెంట్" విధానం ఆధారంగా రాష్ట్రంలో కూడా సమగ్ర జిల్లా పాలన వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రతిపాదించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ గృహ నిర్మాణ కాలనీల్లో ఆరోగ్య సేవలు, క్రీడా మైదానాలు, గ్రంథాలయాలు, ఆహార కేంద్రాలు, పౌర సేవలను ఏకీకృతం చేసిన కమ్యూనిటీ మౌలిక సదుపాయాల నమూనా ప్రతినిధి బృందాన్ని ఆకట్టుకుందని పేర్కొన్నారు.

**జురాంగ్ పోర్టు, ఆటోమేటెడ్ వ్యవస్థల పరిశీలన**

సింగపూర్‌లోని జురాంగ్ పారిశ్రామిక ప్రాంతం, ప్రపంచంలోనే అతిపెద్ద స్వయంచాలిత ఓడరేవులలో ఒకదాన్ని సందర్శించినట్లు మంత్రి తెలిపారు. అక్కడ కంటైనర్ రవాణా, లాజిస్టిక్స్ కార్యకలాపాలు స్వయంప్రతిపత్తి వ్యవస్థలు, కేంద్రీకృత కమాండ్ సెంటర్ల ద్వారా నిర్వహిస్తున్న తీరు అధ్యయనం చేసినట్లు చెప్పారు.

**వాతావరణ మార్పులు, విపత్తు నిర్వహణపై దృష్టి**

వాతావరణ మార్పులను తట్టుకునే పట్టణ ప్రణాళిక, నీటి నిర్వహణ, వరద నియంత్రణ, పచ్చదనం వంటి కార్యక్రమాలు సింగపూర్ ప్రత్యేకతగా నిలిచాయని మంత్రి పేర్కొన్నారు. మహమ్మారి వంటి విపత్తులు వచ్చినప్పుడు అనుసరించాల్సిన విధానాలు, అత్యవసర సన్నద్ధత, సాంకేతికత ఆధారిత పాలనపై అక్కడి అనుభవాలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో స్వదేశీ వ్యాక్సిన్ అభివృద్ధి, భారీ టీకా కార్యక్రమాలు, ఇతర దేశాలకు వైద్య సహాయం అందించిన భారత అనుభవాన్ని కూడా ప్రతినిధి బృందం సింగపూర్ అధికారులతో పంచుకున్నట్లు చెప్పారు.

**90 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రధానాంశాలు**

సమగ్ర జిల్లా పాలన, రియల్‌టైమ్ పర్యవేక్షణ వ్యవస్థలు, పౌర అభిప్రాయ సేకరణ యంత్రాంగాలు, ఏకీకృత ఫిర్యాదు పరిష్కార వేదికలు, శాఖల మధ్య సమన్వయం, డిజిటల్ ఆరోగ్య సేవలు, విపత్తు నిర్వహణ, సైబర్ నేరాల నియంత్రణ, సహజ వ్యవసాయ ప్రోత్సాహం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. సింగపూర్ పరిమాణం, జనాభా ఆంధ్రప్రదేశ్‌తో భిన్నమైనప్పటికీ, అక్కడి ఉత్తమ పాలనా విధానాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా అనుసరిస్తే రాష్ట్రంలో ప్రజాసేవల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు.

# పశ్చిమబెంగాల్ అసెంబ్లీ రద్దు చేసిన గవర్నర్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి గురువారం రద్దు చేశారు. ముఖ్యమంత్రి పదవికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో.. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బీజేపీ శాసనసభా పక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభాపక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మే 4వ తేదీన ఈ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారాన్ని బీజేపీకి ఓటర్ కట్టబెట్టాడు. దీంతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్పష్టమైన మెజార్టీ ఓటర్ ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమా నికి బీజేపీ అగ్రనేతలు ముహూర్తం ఖరారు చేశారు. మే 9వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ప్రకటించారు. మరోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై ఘన విజయం సాధించిన సువెందు అధికారిని ముఖ్యమంత్రిగా నియమిస్తారనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుంది. ఇంకోవైపు ఈ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు విలన్ ఈసీ అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదంటూ ఆమె కుండబద్దలు కొట్టారు. బెంగాల్ అసెంబ్లీ కాలపరిమితి గురువారంతో ముగిసింది. సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయలేదు. దీంతో గత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రకటించారు.

# వివాహ వేడుకలో ఫుడ్ పాయిజన్.. 44 మందికి తీవ్ర అస్వస్థత

**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో వివాహ వేడుకలో ఫుడ్ పాయిజన్ అయింది. దీంతో 44 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దాంతో వారందరిని ఆసుపత్రికి తరలించారు. వారిలో 38 మందిని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా..మరో ఆరుగురిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

**స్పందించిన ఎమ్మెల్యే, మంత్రి..**

ఈ వ్యవహారంపై సమాచారం అందుకున్న వెంటనే కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆయా ఆసుపత్రులకు వెళ్లి.. బాధితులను పరామర్శించారు. ఇదే అంశంపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా స్పందించారు. ఈ ఘటనలో బాధితుల ఆరోగ్యంపై ఆయా ఆసుపత్రుల వైద్యులను ఆరా తీశారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఈ సం



దర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కి వైద్యులు తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మంత్రితో పాటు స్థానిక ఎమ్మెల్యే ఆదేశించారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan